# ఉద్యోగులు ఆధార్ మొబైల్ నెంబర్ నమోదు చేసుకోవాలి

**జిల్లా ట్రెజరీ అధికారి సరోజ**

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ,ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఐఎఫ్ఎం ఐ ఎస్ పోర్టల్ లోని హెచ్ఆర్ మాడ్యూల్ లో ప్రతి ఒక్క ఉద్యోగి తన ఆధార్ కార్డు నెంబర్ మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలని డి టి ఓ సరోజ ఒక ప్రకటనలో కోరారు .ఈ వివరాలను పూర్తి చేసుకున్న తర్వాతనే అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాల బిల్లును ప్రాసెస్ చేసుకోవాలన్నారు ఒకవేళ పై వివరాలను నమోదు చేసుకోకపోతే డి డి వో లకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లులు ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ లో ఓపెన్ కాదని కాబట్టి జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వివరాలను డీడీవోలు కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను అప్డేట్ చేసుకోకపోతే వారికి అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాలు మంజూరు కావన్నారు పై వివరాలను అప్డేట్ చేసుకున్న తర్వాతె పూర్తి వివరాలను వేతనాల బిల్లుకు డిడిఓలు ధ్రువీకరిస్తూ బిల్లుతో పాటు జతపరచాలని జిల్లా ఖజానా శాఖ అధికారి సరోజ ఒక ప్రకటనలో వివరించారు




ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 19 -10-2025 | పేజీలు: 16





# బంద్ సక్సెస్

**తెలంగాణ బంద్‌కి సంపూర్ణ మద్దతు పలికిన తెలంగాణ రా జ్యాధికార పార్టీ**

**అదిలాబాద్ టౌన్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) వ్యవస్థాపక అధ్యక్షు లు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు రాష్ట్రంలో శ నివారం నిర్వహించ తల పెట్టి న తెలంగాణ బంద్ కి తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిం దని ఆదిలాబాద్ జిల్లా టీఆర్పీ నాయకులు తాళ్ళ రవిందర్ తెలిపారు. దేశ స్వాతంత్రం కో సం ఎలాగైతే ఉద్యమం చేశా రో, తెలంగాణ రాష్ట్ర సాధన కో సం ఎలాగైతే ప్రాణ త్యాగాలు, భారీ ఎత్తున ఉద్యమం చేశారో ఇప్పుడు బిసి రిజర్వేషన్ లపై పోరాటం సాగుతుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ డుతున్న రాజకీయ కపట నా టకంలో బీసీ లు కూడా అదే విధంగా అదే పంథాలో ప్రాణ త్యాగాలకు కూడా లెక్కచేయ కుండా అహర్నిశలు కష్టపడు తూ రాష్ట్రంలో భారీ ఎత్తున ఉ ద్యమం చేసే సమయం ఆసన్న మైందని, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల మెడలు


మిగతా 10లో




## గాలి కుంట వ్యాధికి టీకాలు వేసిన పశు వైద్యాధికారి రామచంద్రుడు



**ఖానాపూర్ అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి ):** జాతీయ పశుపోషణ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఇంద్ర నగర్ లో గాలికుంట వ్యాధికి పశువులకు టీకాలను పశువైద్యాధికారి ఏడి రామచంద్రుడు శనివారం వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులకు సోకె గాలికుంట వ్యాధులను నివారించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని దీన్ని రైతులు పశు యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ముందస్తు చర్యగా చేపట్టిన ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీసీ బంద్ విజయ వంత

మద్దతు తెలిపిన అన్ని పార్టీల నేతలు

ధర్నాలు ర్యాలీలు రాస్తారోకో

డిపో కే పరిమితమైన ఆర్టీసీ బస్సులు


13లో

# బిసి లకు రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల్లో తగిన విధంగా లేకపోవడం దురదృష్టకరం

- ఎస్టిపిపి, బిసి, ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు
- మద్దత్తు తెలిపిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్లు

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** బీసీలు రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్నా కూడా రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల్లో తగిన విధంగా లేకపోవడం దురదృష్టకరమని ఎస్టిపిపి, బిసి, ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీల బంద్ కు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ బిసి, ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ తమ పూర్తి మద్దతు తెలపడం జరిగిందనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కెవి శ్రీనివాసరావు తెలిపారు. అలాగే బీసీల బంద్ కు ఎస్టిపిపి ఎస్సీ , ఎస్టీ అసోసియేషన్ సభ్యులు కూడా పూర్తి సహాయ సహకారాలను అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలసి ఎస్టిపిపి జిఎం. ఎం నరసింహారావు కు బిసి ల డిమాండ్లను తెలియజేస్తూ మెమోరాండంను సమర్పించారు . నేటి ఈ బిసి ల బంద్ మన బీసీ వర్గాల ఆత్మగౌరవంతో పాటు, దామాషా పద్ధతిన చట్టసభల్లో రాజ్యాంగ పదవులు సాధించడం భవిష్యత్తులో బీసీల రాజ్యమే ధ్యేయంగా ముందుకు కదలాలని కోరారు .దశాబ్దాలుగా బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందడం లేదని దానివల్ల బీసీలు అన్ని రకాలుగా నష్టపోయారని తెలియజేశారు. బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ



రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ బీసీ సంఘాల నిరంతర కృషి , అనేక ఉద్యమాల ఫలితంగా ప్రస్తుత గవర్నమెంటు బీసీలకు ఇటీవల బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో నెంబర్ 9 ని విడుదల చేసిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కొంతమంది నాయకులు కోర్టులో పిటిషన్ వేయడం ద్వారా బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అది సరి కాదని అన్నారు. అలాగే ఈ బీసీల బంద్ కి ఎస్టిపిపి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్లు కూడా తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏజీఎం(పిపిఎస్) చీఫ్(ఓ,ఎం) మదన్మోహన్, ఎస్టిపిపి బీసీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి శ్రీనివాస్ , సింగరేణి ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. పంతులా , ఎస్టిపిపి ఎస్సీ లైసెనింగ్ ఆఫీసర్ వెంకటయ్య, డీజీఎం(వాటర్ సిస్టమ్స్) జనగామ శ్రీనివాస్ , డిజీఎం(ఆపరేషన్స్) సంతోష్ కుమార్ , బీసీ, ఎస్సీ , ఎస్టీ అసోసియేషన్ల సభ్యులు పాల్గొన్నారు .

# అధికార,ప్రతిపక్ష పార్టీలు బంద్ లో పాల్గొని ఎవరి పై పోరాటం చేస్తున్నారో స్పష్టం చెయ్యాలి

- తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ
- జిల్లా వ్యాప్తంగా బీసీ ద్రోహులు కుట్ర దారుల దిష్టి బొమ్మల దహనం

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** అధికార,ప్రతిపక్ష పార్టీలు బంద్ లో పాల్గొని ఎవరి పై పోరాటం చేస్తున్నారో స్పష్టం చెయ్యాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ డిమాండ్ చేశారు . తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యడం లో భాగం గా టీఆర్పి మంచిర్యాల జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ అధ్యక్షతన జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాల్లో నిరసన తో కూడిన దర్న కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు బీసీ రిజర్వేషన్ 42 శాతం రాకుండా అడ్డుకుంటున్న వివిధ పార్టీ సంఘాలు బీసీ ద్రోహుల, కుట్ర దారుల దిష్టి బొమ్మలను జిల్లా వ్యాప్తంగా దహనం చేశారు .. బందు లో భాగం గా ప్రభుత్వ పాఠశాలలు వ్యాపార సముదయాలను పూర్తిగా బంద్ చేయించి బందు ను విజయవంతం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ, బందు కు పిలుపును ఇచ్చిన ఆ మేధావి వర్గానికి అయినా అస్సలు తెలుసా. బందు ఎందుకు ఎవరి పై నిరసనతో పిలుపు ను ఇచ్చారని ప్రశ్నించారు . రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్న 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని వారి అధికారాలతో బీసీ ప్రజలకు ఇవ్వొచ్చని , కానీ కేవలం బీసీ లపై కపట ప్రేమ ప్రదర్శిస్తూ బీసీలకు రిజర్వేషన్ లను అడ్డుకుంటూ తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారని మండి పడ్డారు. అన్నీ పార్టీలు అన్ని సంఘాలు కేవలం స్వార్థ రాజకీయాల కోసమే నేటి ఈ బందు కార్యక్రమం అని , బీసీ రిజర్వేషన్స్ అడ్డుకుంటున్న ద్రోహులు, కుట్ర దారులకు నిరసనగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ బందు లో పాల్గొని దిష్టి బొమ్మలను దహనం చేసి మంచిర్యాల జిల్లాలో బందు ను విజయవంతం చెయ్యడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో బీసీ వాదాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యన్ని గ్రామ స్థాయి లో తీసుకెళ్లి బలోపేతం చేస్తాం అని స్పష్ట%శీ% చేశారు. ఎప్పటికి అయినా బీసీ వాదాన్ని అడ్డ పెట్టకొని స్వాలాభం చూసుకుంటున్న బీసీ లు మారాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తో పని చెయ్యాలని పిలుపు ను ఇచ్చారు. బీసీలను మోసం చేసే పార్టీ లకు రాజకీయ సమాధులు కడతాం అని హెచ్చరించారు.





# డీసీసీ జిల్లా అధ్యక్షుల ఎంపికలో ఎస్సి, ఎస్టి ,బిసి సామాజిక వర్గాల నేతల ప్రాతినిధ్యాన్ని కాపాడుతాము

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత ఇస్తూ, ముఖ్యంగా ఎస్సి, ఎస్టి ,బిసి సామాజిక వర్గాల నేతల ప్రాతినిధ్యాన్ని కాపాడుతూ, కనీసం ముగ్గురు అర్హుల జాబితాను ఢిల్లీకి పంపనున్నట్లు ఏఐసీసీ పరిశీలకుడు నరేష్ కుమార్ తెలిపారు . తర్వాతి దశలో, ఏఐసీసీ అధిష్టానం జాతీయ స్థాయిలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని జిల్లా అధ్యక్షులని ప్రకటించనున్నారన్నారు. డీసీసీ జిల్లా అధ్యక్షుల ఎంపిక కోసం ఏఐసీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రక్రియలో భాగంగా, ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య ఏఐసీసీ పరిశీలకుడు నరేష్ కుమార్ కు తన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు నరేష్ కుమార్ , అడువాల జ్యోతి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పులి అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ,గత ఐదేళ్లుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, వారి సామర్థ్యం, సామాజిక ప్రతినిధిత్వం, పార్టీపై ఉన్న నిబద్ధత ఆధారంగా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు కూడా పాల్గొన్నారు .ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు పిసిసి పరిశీలకులకు తన అభిప్రాయం తెలియజేస్తూ, యూనియన్ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ సారథ్యంలో కాంపెల్లి సమ్మయ్య గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో సేవ చేస్తూ, ఐఎన్టీయూసీ ద్వారా కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తూ, బూత్ స్థాయి, మండల స్థాయి, బ్లాక్ స్థాయిలో, జిల్లా కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నారని తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కాంపెల్లి సమ్మయ్య జిల్లాలో ప్రజల్లో పట్టు ఉన్న నేతగా, మంచి పేరు సంపాదించారని, ఆయనకు డీసీసీ జిల్లా అధ్యక్ష పదవిలో ప్రాధాన్యత కల్పించాలని పరిశీలకులను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు కలవేని శ్యామ్, జీవన్ జోయల్, మిట్ట సూర్యనారాయణ, దేవి భూమయ్య, శంకర్ రావు, రాంశెట్టి నరేందర్, పానుగంటి వెంకటస్వామి, సంఘ బుచ్చయ్య, యన్. సదయ్య, లక్ష్మీనారాయణ, మదన్ లు పాల్గొన్నారు .

# నిహారిక జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్18 (ప్రజా జ్యోతి):** ఆరెగూడె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెగూడెలో ఆదర్శ కార్యక్రమం చోటు చేసుకుంది. ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కుడుదుల రాజన్ బాబు, కుడుదుల స్వరూప కూతురు నిహారిక జ్ఞాపకార్థంగా విద్యార్థులకు 105 ప్లేట్లను డోనేషన్ చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్స చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇలాంటి దాతృత్వం పాఠశాల అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రవి, గ్రామ మాజీ సర్పంచ్ పురుషోత్తం, ఉప సర్పంచ్ సంతోష్, గ్రామ పెద్దలు సోమయ్య, వసంతరావు, గణపతి, తిరుపతి, శ్రీకాంత్, దేవేందర్, రమేష్, ప్రకాష్, రవీందర్, రాజు, నానాజీ, సురేందర్, సాయి, తార, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు న్యాయం చేయకుంటే ఊరుకునేది లేదు.

**లక్షెట్టిపేట, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** బీసీలకు న్యాయం చేయకుంటే ఊరుకునేది లేదని బీసీ జె ఏ సీ నాయకులు అన్నారు. బీసీ రిజర్వేషన్స్ కు వ్యతిరేకంగా కొందరు వ్యక్తులు బీసీల హక్కులను కాలరాసే విధంగా హైకోర్టులో పిటిషన్ వేసి స్టే వచ్చేలా చేశారని రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సంఘాల నాయకుల పిలుపుతో శనివారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐక్య బీసీ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 % చట్టసభల్లో సముచిత స్థానాన్ని కల్పించాలన్నారు. పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు బీసీ లకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఎంతో ముందు చూపు రాజ్యాంగంలో మెజారిటీ ప్రజలకు న్యాయం చేయాలని రిజర్వేషన్స్ కల్పిస్తే కొందరు అడ్డు పడటం అన్యాయమని వివరించారు. కాగా, పట్టణంలో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రమణ



మూర్తి, ఎస్సై సురేష్ లు బందోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆరీఫ్, అశోక్, బియ్యాల తిరుపతి, బీజేపీ నాయకులు ముత్తే సత్తయ్య, బీ ఆర్ ఎస్ నాయకులు పాదం శ్రీనివాస్, అంకతి రమేష్, బీసీ ప్రజాసంఘాల కన్వీనర్ కళ్యాణం రవి, కుల సంఘాల నాయకులు అంకతి కిషన్,మాజీ రైతు సమితి అధ్యక్షులు చుంచు తిరుపతి, అంబేద్కర్ సంఘం నాయకులు చిప్పకుర్తి నారాయణ, తొగరి రాజు, మాలం చిన్నయ్య, పెద్ద మొత్తంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.



## బిసి రిజర్వేషన్ల కోసం కాగజ్‌నగర్‌లో బంద్ విజయవంతం

**కాగజ్‌నగర్ రూరల్: అక్టోబర్18:(ప్రజా జ్యోతి):** బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో బంద్ నిర్వహించారు. బిసి సంఘాలపై జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ జిల్లా అధ్యక్షుడు తుమ్మ రమేష్ మాట్లాడుతూ ఇది చావో రేవో తెలుసుకునే సమయం, బిసి వర్గాలు ఐక్యంగా నిలబడాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిసి జేఏసీ పిలుపు మేరకు జరిగిన ఈ బంద్‌కు అన్ని కుల సంఘాలు, అలాగే బి.ఆర్.ఎస్,బి.జె.పి, ఎం.ఆర్.పి.ఎస్, సి.పి.ఎం, సి.పి.ఐ పార్టీలు, వ్యాపార వర్గాలు, సీనియర్ సిటిజన్లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, మాజీ చైర్మన్ దస్తగిరి, లెండుగురె శామ్‌రావు, కొంగ సత్యనారాయణ, గోలేం వెంకటేష్, పొన్నం రమేష్, సుంకరి తిరుపతి, వీర బద్రచారి, గుల్లపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**నస్పూర్,అక్టోబర్ 18, ప్రజా జ్యోతి :** నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు, ఆస్తి పన్నులు వసూలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు కాబడి పనులు ప్రారంభం కానీ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా ప్రారంభించేలా చూడాలని, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ల స్థాయిల వారీగా జరిగిన నిర్మాణ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఫోటోలను పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. వివిధ కారణాలతో నిలుపుదల జరిగిన లబ్ధిదారుల వివరాలతో జాబితా రూపొందించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలని, మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించాలని, ప్రజావాణి కార్యక్రమంలో



మున్సిపాలిటీలకు సంబంధించి అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో అనధికార నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మురుగు కాలువల నిర్మాణాలలో సామాజిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు శ్రద్ధ వహించాలని, నివాస ప్రాంతాలు, మురుగు కాలువలు, అంతర్గత రహదారులపై ఎప్పటికప్పుడు చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించేలా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

# మద్యానికి బానిసై మద్యం మత్తులో తండ్రిని చంపిన తనయుడు.

**జన్నారం,అక్టోబర్18(ప్రజాజ్యోతి):** మద్యానికి బానిసై మద్యం మత్తులో తండ్రిని కొడుకు హత్య చేసిన విషాద ఘటన జన్నారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని సేవాదాస్ నగర్ కు చెందిన జాదవ్ శంకర్ నాయక్ (58) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని కుమారుడు జాదవ్ నూర్ సింగ్(30) మద్యానికి



బానిసై రోజు తాగి కుటుంబ సభ్యులతో గొడవపడమే కాకుండా తండ్రితో కూడా గొడవపడేవాడు. నూర్ సింగ్ మద్యానికి బానిసై తరుచు గొడవ పడడంతో ఆయన భార్య రేణు భాయ్ పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్ళిపోయింది. తరచూ తాగి వచ్చి తండ్రి శంకర్ నాయక్ ను డబ్బులు ఇవ్వమని వేధించేవాడు. శనివారం ఉదయం శంకర్ నాయక్ ఇంట్లో రొట్టెలు చేస్తున్న సమయంలో నూర్ సింగ్ మద్యం మత్తులో పదునైన ఆయుధంతో శంకర్ నాయక్ తల వెనుక భాగంపై కొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు బంధువులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టామని లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి తెలిపారు. నిందితుడు నూర్ సింగ్ పరారీలో ఉన్నాడని కుమార్తె భూక్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ గొల్లపెల్లి అనూష తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారని తెలిపారు.

# అమెరికా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల వాసుల మృతి

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** అమెరికా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల వాసులు పాత రమాదేవి (52),కుమార్తె తేజస్వి (32) లు మృతి చెందారు .భారత కాల మాన ప్రకారం శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరు మరణించారని సమాచారం . వీరికి మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తీవ్ర సంతాపం ప్రకటించారు .వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా లోని రెడ్డి కాలనీ నివాసి ,సింగరేణి విశ్రాంత కార్మికుడు , విశ్రాంత ఉద్యోగుల సంఘం సంఘం నాయకుడు పాత విఘ్నేష్ దంపతులు ఇరువురు అమెరికా లో ఉన్న వీరి కూతురు వద్దకు ఇటీవలనే అమెరికా వెళ్లడం జరిగింది. నేడు అమెరికా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో విఘ్నేష్ గాసతీమణి శ్రీమతి



రమాదేవి , కుమార్తె శ్రీమతి తేజస్విని రోడ్డు ప్రమాదంలో మరణించినార అనే దుర్వార్త చెప్పడానికి చాన బాధ పడుతున్నామని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, రాళ్లబండి రాజన్న గౌరవ అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి పి నర్సయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు . . శ్రీమతి రమాదేవి , తేజస్విని ల మరణం పట్ల సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నదని, వీరి పవిత్ర ఆత్మలు ఎక్కడున్నా కూడా శాంతించాలని కోరుతున్నామని , అదే విధంగా విఘ్నేశ్ కు వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు .

# కపాస్ కిసాన్ అప్ పై రైతులకు అవగాహన

**కాసిపేట అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండలం లోని గుర్వాపూర్, పెద్దాపూర్ దేవాపూర్ గ్రామల లో రైతులకు కపాస్ కిసాన్ అప్ పై పత్తి కొనుగోలు పై రైతులకు అవగాహన కల్పించడం



జరిగిందని మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు పత్తి మద్దతు ధర పొందాలంటే తేమ శాతం 8-12% ఉండాలి అని కపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుకింగ్ కొరకు రైతు భరోసా సైట్ లోనీ మొబైల్ నెంబర్ నే రిజిస్టర్డ్ ఐడి గా తీసుకోవడం జరుగుతుంది అని తప్పుగా ఉన్న మొబైల్ నెంబర్ల ను సరి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు డి. శ్రీధర్ సంధ్యారాణి రైతులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని నయవంచనకు గురి చేసింది

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శనివారం జరిగిన రాష్ట్ర బందు లో భాగంగా మంచిర్యాల బంద్ కు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ బీజేపీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మంచిర్యాల బస్టాండ్ వద్ద నుంచి బైక్ ర్యాలీ ని ప్రారంభించారు . ఈ ర్యాలీ మార్కెట్ రోడ్, రైల్వే స్టేషన్ రోడ్, శ్రీనివాస్ థియేటర్ రోడ్డు లద్వార ర్యాలీ కొనసాగించారు. ఈ బంధు కు సహకరించాలని వ్యాపారస్తులను కోరుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ముకేష్ గౌడ్, అమీరిశెట్టి రాజుకుమార్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బీసీలను నయవంచనకు గురి చేసింది అన్నారు. గత తెరాస ప్రభుత్వం బీసీ లను అణగదొక్కింది అని ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లను బూటకపు మాటలతో వాగ్దానాలు ఇచ్చి మోసం చేసింది అన్నారు. బీసీలను ఆదుకునేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని బీసీలకు రాజకీయంగా పదవులతో అవకాశాలు కల్పించిందని అన్నారు .ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట మండలంలో సంపూర్ణంగా బీసీ బంద్

**కాసిపేట అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేపట్టిన రాష్ట్ర బీసీ బంద్ శనివారం కాసిపేట మండలంలో విజయవంతమైంది మండలంలోని కొండాపూర్ యాప వద్ద బిసి అన్ని కులాలు ఒకే ఐక్యవేదిక గా ఏర్పడి సంపూర్ణ మద్దతు తెలిపి బంద్ చేపట్టారు కాంగ్రెస్ బీఆర్ఎస్, బిజెపి, పార్టీలు బంద్ కు సంపూర్ణ మద్దతు ఇచ్చాయి. ఈ సందర్భంగా విద్యా సంస్థలు వ్యాపార వాణిజ్య సంస్థలు హొటల్ లను మూసివేసారు ఆర్టీసీ బస్సు నడవకపోవడంతో రోడ్డు నిర్మానుష్యంగా మారింది బీసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. బంద్ విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపార వాణిజ్య సంస్థలకు ఆయా సంఘ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. నిరసన కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు ముత్యాల రాజమౌళి సెక్రెటరీ మెరుగు శంకర్ మాజీ ఎంపిటిసి పార్వతి మల్లేష్ మున్నూరు కాపు అధ్యక్షులు అక్కెనపల్లి శ్రీనివాస్ మైదం రమేష్ పద్మశాలి అధ్యక్షులు బి. శ్రీనివాస్ సుంకే రాజమౌళి విశ్వబ్రాహ్మణ సంఘం శిలోజ మురళి గౌడ సంఘం శ్రీనివాస్ గౌడ సంఘం గౌరవాధ్యక్షులు పల్లె మల్లయ్య గాండ్ల సంఘం నుండి అమనగంటి సత్యనారాయణ లెక్కల వెంకటయ్య పేరుక సంఘం అధ్యక్షులు ఎంబడి కిషన్ అప్పని శ్రీనివాస్ రజక సంఘం అధ్యక్షులు డి లక్ష్మణ్ నాయిని బ్రాహ్మణ తిరుపతి వడ్డెర సంఘం మహంకాళి రాజు పూస వేర్ల భీమయ్య కోడేటి రాజా గౌడ్ గడ్డం పురుషోత్తం కసాడి శ్రీనివాస్ రమేష్ నేరెళ్ల రవి సుమన్ బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు




# బీసీ రిజర్వేషన్లను అడ్డుకొని బీసీలకు ద్రోహం చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం

- వామపక్షాల ,ప్రజా సంఘాల నాయకులు
- జిల్లా కేంద్రం లో కేంద్ర బీజేపీ ప్రభుత్వ దిష్టి బొమ్మ శవయాత్ర
- అడ్డుకున్న పోలీసులు ,ఉద్రికత

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** బీసీ రిజర్వేషన్లను అడ్డుకొని బీసీలకు ద్రోహం చేసింది కేంద్ర బీజేపీ ప్రభుత్వం అని సీపీఎం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఆర్సిపి, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ,ప్రజా సంఘాల వామపక్ష నాయకులు ఆరోపించారు .రాష్ట్ర బంద్ తో బీజేపీ, మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక చేసిన బీసీ ఉద్యమం అని అన్నారు . తెలంగాణా బిసి ల బందు సందర్భంగా వామపక్ష నాయకులు ర్యాలీని నిర్వాహించి బెల్లంపల్లి చౌరస్తాలో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ దిష్టి బొమ్మ శవయాత్ర అడ్డుకొని బొమ్మను లాక్కునే ప్రయత్నంలో పోలీసులకు,నాయకుల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకున్నది. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట బీసీల 42 శాతం రిజర్వేషన్లకు అడ్డం పడుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మతో వామపక్ష పార్టీలు శవయాత్ర చేస్తున్న సందర్భంగా పోలీసులు వచ్చి దిష్టిబొమ్మను లాక్కున్నారు. పోలీసులకు వామపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం బస్టాండ్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వామ పక్షాల నాయకులు మాట్లడారు .బిసిల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకున్న దోషి బిజెపి,మోడీ అని, రాష్ట్రంలో కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని బీజేపీ చూస్తున్నదని, బీజేపీకి బీసీలపైన ప్రేమ కంటే కుట్ర రాజకీయలు చెయ్యడంలో దిట్ట అని, తెలంగాణలోని బీజేపీకి చెందిన 8 ఎంపీ లు, ఇద్దరు కేంద్ర మంత్రులు,8 ఎం ఎల్ ఏ లు రాజీనామలు చెయ్యలని, అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకు వెళ్ళడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు .కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల సవితి తల్లి ప్రేమను చూపుతూ బీసీల అభివృద్ధికి ఆటంకంగా మారింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని




రాష్ట్ర బంద్ జరుగుతుంటే బీసీలకు రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించే స్థానంలో ఉన్న బీజేపీ పార్టీ మద్దతుగా నేడు ర్యాలీలో ప్రదర్శనలో పాల్గొనడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 ఎం పి లు,ఇద్దరు కేంద్ర మంత్రులు,8 ఎం ఎల్ ఎ లు,ముగ్గురు ఎం ఎల్ సి లు ఉన్న కేంద్రంపై ఒత్తిడి చెయ్యకుండా చాతకని ప్రతి నిధులు ఉన్నారన్నారు .రాష్ట్రంలో బిజెపి పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు మీకు బీసీల పట్ల ప్రేమ ఉంటే, రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే మీ పదవులకు రాజీనామాలు చేసి తమ చిత్త శుద్ధి చుపించుకోవాలి. కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల తమ వైఖరి మార్చుకోవాలని లేకుంటే ప్రజా పోరాటాలతో బిజెపికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి,లాల్ కుమార్ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి,కామిళ్ల జయ రావు ఐఆర్.సి.పి రాష్ట్ర కార్యదర్శి,జాడి దేవరాజ్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ,గోమాస ప్రకాష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, దుంపల రంజిత్ కుమార్, కె. ప్రేమ్ కుమార్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మీడివెల్లి రాజ్ కుమార్ పాయిరాల రాములు,ఇ రాజేందర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్ర నాయకులు శ్రీనివాస్,శ్రీకాంత్, బ్రహ్మానందం, తిరుపతి రెడ్డి, మల్లన్న, సురేందర్, ఐఆర్ సిపి నాయకులు తాడురి పోషన్న, తిరుపతి, రామన్న,శ్రీనివాస్, రాజన్న,ప్రకాష్, పాష,రమేష్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఎం .రాములు, ప్రభాకర్,మహేష్,బీసీ సంఘాల నాయకులు కనుకుంట్ల మల్లన్న, కొండయ్య,వీర స్వామి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు చట్టరూపం దాల్చకుండా అడ్డుకుంటున్నది ఎవరు .?

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** "మాటల్లో మద్దతు దపనిలో మోసం" అని అసలు బీసీ రిజర్వేషన్లు చట్టరూపం దాల్చకుండా అడ్డుకుంటున్నది ఎవరని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బహుజన్ సమాజ్ పార్టీ సమావేశంలో, జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ప్రతి పార్టీ , కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లు బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇస్తున్నామని చెబుతున్నాయని, కానీ గత 10%-%15 సంవత్సరాలుగా బీసీలకు జనాభా నిష్పత్తికి తగిన రిజర్వేషన్లు చట్టరూపం దాల్చకుండా అడ్డుకుంటున్నది ఎవరనేది ఇప్పుడు ప్రజలకు స్పష్టంగా తెలుసుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు."మాటలు ఒకటే... కానీ చర్యలు ఎక్కడ అని అన్నారు .బీసీ జనాభా తెలంగాణ రాష్ట్రంలో 54 శాతం ఉన్నా, వారికి కేవలం 29 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయని, అదే సమయంలో, బీసీ కులాల సంఖ్య 139 కి పైగా ఉన్నా, వారిలో కేవలం కొద్ది కులాలకే రాజకీయ, విద్యా, ఉద్యోగ అవకాశాలు అందుతున్నాయని, ఇది రాజ్యాంగంలోని సమానత్వం (ఆర్టికల్ 14)కు, సామాజిక న్యాయం (ఆర్టికల్ 15(4), 16(4))కు విరుద్ధమన్నారు . ఇక రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ నివేదికలు సిద్ధం చేసి కూడా వాటిని గోప్యంగా ఉంచడం, చట్ట సభల్లో చర్చించకపోవడం, చట్టరూపం ఇవ్వకపోవడం అనేది బీసీ హక్కుల మీద దాడి" అని అన్నారు.మండల్



కమిషన్ అమలు చేయించిన ఘనత కాన్షిరాం గారిదని ఆయన గుర్తు చేశారు .బీసీలకు రిజర్వేషన్లు ఒక 'ఉపకారం' కాదని, అది రాజ్యాంగ హక్కు అని, ఈ హక్కు సాధించడానికి దేశవ్యాప్తంగా గొంతు వినిపించినది ఒక్కరే అది బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యవర్ కాన్షిరాం అని అన్నారు .ఆయన 'మండల్ కమిషన్ లాగూ కరో, నహీతో కుర్చీ ఖాళీ కరో' అంటూ ప్రారంభించిన ఉద్యమం వల్లే, 1990లో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేసిందని, ఇది భారత బీసీ ఉద్యమ చరిత్రలో బహుజన సమాజ్ పార్టీ చేసిన అద్భుతమైన విప్లవాత్మక మార్పు అన్నారు .బీసీలను మోసం చేసే రాజకీయాలు ఆగాలని, ప్రతి ఎన్నికలో బీసీల పేరుతో వాగ్దానాలు చేసే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికీ బీసీ రిజర్వేషన్లను చట్టరూపం దాల్చకుండా అడ్డుకుంటున్నాయని, ఈ పార్టీలు బీసీలను రాజకీయ పావులుగా ఉపయోగించి, ఓట్ల బ్యాంకుగా మలచుకున్నాయన్నారు.

# ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లపై రాష్ట్ర బంద్ నిర్వహించడం బీసీ ఉద్యమకారుల ఘనత

✦ సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అసోసియేషన్ నాయకులు

✦ అన్ని గనులు, డిపార్టుమెంటు ల వద్ద వినతిపత్రాలు

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లపై రాష్ట్ర బంద్ నిర్వహించడం బీసీ ఉద్యమకారుల బీసీ సమాజం యొక్క ఘనత అని శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు అన్నారు . సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర కమిటి పిలుపు మేరకు ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంటు లలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు . ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, పాలక ప్రభుత్వాలు రిజర్వేషన్లు ప్రకటించకపోవడంతో చట్టసభలలో బీసీలు లేకపోవడం వల్ల బీసీలకు కావలసిన ఉద్యోగాలు,సంక్షేమం అన్నియు కూడా బీసీ సమాజానికి దక్కడం లేదన్నారు . వెంటనే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ బిల్లును చేర్చి వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు .తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుకు సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, ఈ నేపథ్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ మైన్స్ మరియు డిపార్ట్మెంట్లలో మెమొరాండం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ముఖ్య అతిథులు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ముస్కె సమ్మయ్య, పెట్టం లక్ష్మణులు మాట్లాడుతూ, ఎలాంటి కమిటీలు లేకుండా మాకు కావాలని అగ్రవర్ణాలు రిజర్వేషన్ అడగకున్నను వారికి




ఎకనామికల్ వీకర్ సెక్షన్ పేరుతో (ఈ డబ్ల్యు ఎస్) రిజర్వేషన్ 10 శాతం ఒక వారం లోపలే కల్పించి ముందుకు పోయిన కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ కు కుంటి సాకులు చెప్పడం శోచనీయమన్నారు. బీసీలు తెలుచుకుంటే పాలక ప్రభుత్వాలు ఏవియు కూడా మిగలకుండా కాలగర్భంలో కలిసిపోతాయని, బీసీలు ఆగ్రహించక ముందే బిల్లును చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏరియా స్థాయిలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , బ్రాంచ్ కార్యదర్శులు బరపాటి మారుతి, బద్రి బుచ్చయ్య, రాచర్ల చంద్రమోహన్, రఘురాం, కొత్తపెల్లి రవీందర్, రాందాస్, వెంగళ, కుమారస్వామి, గొర్ల సంతోష్, గొల్ల మహేందర్, కొట్టే శ్రీకాంత్, మల్లేష్, పుప్పాల సంపత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ గనులు, డిపార్ట్మెంట్ల ఫిట్ సెక్రటరీలు అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ లు వినోద్, రమేష్, సురేష్, శ్రీనివాస్, కుమారస్వామి, తాళ్లపల్లి పవన్, లక్ష్మణ్, సిద్దం అజయ్, తిరుపతి, హనుమంతు, సారంగపాణి, పెట్టం శ్రీనివాస్, దిడ్డి రమేష్, మదన్ శ్రీనివాస్, మనోజ్, భీమన్న, వికాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సోదర,సోదరీమణులు, నాయకులు, ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై బీసీ రిజర్వేషన్ల సాధనకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

# మంచిర్యాల లో తెలంగాణ రాష్ట్ర బంద్ ప్రశాంతం ..విజయవంతం

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ తో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ శనివారం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ మంచిర్యాల జిల్లాతో పాటు, మంచిర్యాల పట్టణంలో విజయవంతం అయింది. ఈ బంద్ లో మంచిర్యాల జిల్లా బీసీ సంఘాల నాయకులతోపాటు కాంగ్రెస్ ,టీఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు , వామపక్షాల పార్టీల నాయకులు బంద్ కు మద్దతు తెలిపి భారీ గా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తాను ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం ఇవ్వడానికి కట్టుబడి ఉండాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని దీని అమలుకు సహకరించాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు. బంద్ సందర్భంగా పట్టణంలోని హోటల్లు, సినిమా హాళ్ళు, పెట్రోల్ బంకులు, వ్యాపార ,వాణిజ్య సంస్థలు ఈ బందులో పాల్గొని విజయవంతం కావడానికి సహకరించారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులు కూడా తిరగలేదు. ఎప్పుడు రద్దీగా ఉండే మంచిర్యాల బస్టాండు బంద్ సందర్భంగా ప్రయాణికులు లేక వెల వెల పోయింది. డిపో లోనే ఎక్కడి బస్సులు అక్కడే బస్టాండ్లో నిలిచిపోయాయి. అత్యవసర ఉన్న ప్రయాణికులు బస్సు కోసం వచ్చినా కూడా రాష్ట్ర బంద్ కావడంతో బస్సులు నడిపించలేకపోవడంతో ఇబ్బందులకు గురి అయ్యారు. అయితే సాయంత్రం నుంచి బస్సులు ప్రారంభమయ్యాయి. ఇక ఎప్పుడు రద్దీగా ఉండే ఐబి అంబేద్కర్ చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా, వెంకటేశ్వర థియేటర్ చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా లో వాహనాల రాకపోకలు, జన సంచారం లేక బోసిపోయి కనిపించాయి. మార్కెట్లో కూడా దుకాణాలు బంద్ ఉండడంతో బంద్ వాతావరణం స్పష్టంగా కనిపించింది. తెలంగాణ రాష్ట్ర



బంద్ సందర్భంగా మంచిర్యాల పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల కోసం ప్రతి ముఖ్యమైన కూడళ్ల వద్ద పోలీసు అధికారులు పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేశారు . బంద్ ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇక బీసీ సంఘాలు, ఇతర పార్టీ ల వారు అందరూ ఐబి చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరి తమ వాయిస్ ను వేరువేరుగా వినిపించారు. అంతేకాకుండా టిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలను నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలో చాలా కాలం తర్వాత జరిగిన రాష్ట్ర బంద్ అయిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న అంశంపై జరిగిన రాష్ట్ర బందులో భాగంగా జరిగిన మంచిర్యాల బంద్ విజయవంతం కావడంపై బీసీ సంఘాల నాయకులు వర్షం వ్యక్తం చేయడమే కాకుండా, విజయవంతం కావడానికి సహకరించిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10,000/ రూపాయల విలువైన నిత్యవసర సరుకులు అందజేశారు

**సిర్పూర్ (టి) అక్టోబర్ 18, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలోని ఎల్లాపాటర్ గ్రామంలో భార్యపై కోపంతో ముజాయిజ్ బెగ్ అత్తింటిని నిప్పు పెట్టడంతో బాధితురాలు షమాబి కుటుంబం నిర్భంద స్థితికి చేరింది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీతో లింగాపూర్ ఎస్సై గంగన్న ఇల్లు కాలిపోయిన అభాగ్యులైన క్షమాబి కుటుంబాన్ని పరామర్శించారు. రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ అబ్దుల్ రెహమాన్ జిలాని సహకారంతో బాధిత కుటుం బాన్ని 10,000 విలువైన నిత్యా వసరసరుకులుఅందజేశారు .లింగాపూర్ ఎస్.ఐ. గంగన్న మాట్లాడుతూ! బాధిత కుటుం బానికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. నిందితుడిపై కఠిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ మాట్లాడు తూ!మానవతా సేవ దృక్పథంతో తో అభాగ్యురాలికి ఆర్థిక సాయం చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పం దించి బాధితురాలికి ఉండడానికి ఇందిరమ్మ మంజూరు చేయాలని అన్నారు. అదేవిధంగా బాధిత కుటుంబాన్ని ఆర్థిక సహాయం చేయాలని కోరారు ఈ కార్య క్రమంలో లింగాపూర్ పోలీస్ సిబ్బంది, రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు,సామాజిక సేవకుడు జాటోత్ దవిత్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. స్థానికులు పోలీసుల సేవా హృదయాన్ని, ఫౌండేషన్ మానవతా దృక్పథాన్ని అభినందించారు.

## అగరగూడ రేషన్ షాపు పీడీఎస్ పంపిణీ బియ్యం నాణ్యత లోపం పై,జిల్లా ఎన్ఫోర్స్ మెంట్ అధికారులకు గ్రామస్తులు పిర్యాదు...

**చింతల మానేపల్లి:అక్టోబర్ 18,(ప్రజా జ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం లోని అగరగూడరేషన్ షాపు లో, ముక్కిన రేషన్ బియ్యం తినేది ఎలా ? అనే శీర్షికన,,2025అక్టోబర్ 17న వాట్సాప్ లో వచ్చిన వార్తకు ప్రతిస్పందనగా 2025అక్టోబర్ 18న జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులైన శ్రీనివాస్, రాజ్ కుమార్ లు టెక్నికల్ అసిస్టెంట్, స్థానిక గిర్దవర్ లతో కలిసి సంయుక్తంగా పెంచికలపేట మండలం అగర్ గూడ రేషన్ షాపు ను సందర్శించి,అచ్చట ఉన్న భౌతిక నిలువలను తనిఖీ చేసి కెమికల్ పరీక్ష నిమిత్తం శాంపిల్ సేకరించడం జరిగింది. ఇట్టి శాంపుల్స్ ను సివిల్ సప్లై కమిషనర్ హైదరాబాద్ కు పంపించడం జరిగింది. ఇట్టి బియ్యం నాణ్యత విషయమై ఈ సందర్భంగా అగర్ గూడా గ్రామ ప్రజల నుంచి ఫిర్యాదును స్వీకరించి తగిన చర్యల కోసం పై అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ఇట్టి శాంపుల్ పరీక్షల్లో నాసిరకం అని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని, ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలియజేశారు. ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చేసినట్లయితే ఉపేక్షించేది లేదు.



## బిసి లకు రాజకీయ, సామా జిక, విద్య, ఉద్యోగాల్లో తగిన విధంగా రిజర్వేషన్లు కల్పించ కపోవడం దురదృష్టకరం

**సిర్పూర్(టి),18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టీ) లో బీసీ బంద్ విజయవంతం తెలంగాణ రాష్ట్రం మొట్టమొదటి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ సిర్పూర్ (టి) మండల కేంద్రంలో రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు స్వచ్ఛందంగా బంద్ పాటించిన అన్ని వర్గాల ప్రజలు,వ్యాపారస్తులుబీసీలు రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్నా కూడా రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల్లో తగిన విధంగా రిజర్వేషన్లు కల్పించకపోవడం దురదృష్ట కరమని బిసి వర్గాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీల బంద్ కు బీసీ జేఏసీ పిలుపుమేరకు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందు పాటించి సహకరించారు.నేటి ఈ బిసి ల బంద్ మన బీసీ వర్గాల ఆత్మ గౌరవంతో పాటు, దామాషా పద్ధతిన చట్టసభల్లో రాజ్యాంగ పదవులు సాధించడం భవిష్యత్తులో బీసీల రాజ్యమే ధ్యేయంగా ముందుకు కదలాలని కోరారు .దశాబ్దాలుగా బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందడం లేదని దానివల్ల బీసీలు అన్ని రకాలుగా నష్టపోయారని తెలియజేశారు. బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ




సంఘాల నిరంతర కృషి , అనేక ఉద్యమాల ఫలితంగా ప్రస్తుత గవర్నమెంటు బీసీలకు ఇటీవల బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో నెంబర్ 9 ని విడుదల చేసిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కొంతమంది నాయకులు కోర్టులో పిటిషన్ వేయడం ద్వారా బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అది సరి కాదని అన్నారు.అలాగే ఈ బీసీల బంద్ కి ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి,ఈరోజు శని వారం అంగడి బజార్ ఉండడం తో మధ్యాహ్నం మూడు గంటల నుండి వ్యాపారస్తులు యధా విధిగా తమ వ్యాపారాలను, కొనసాగించారు.దుకాణదారులు షాపులను తెరిచి వ్యాపారం నిర్వహించారు.వ్యాపారాలను సిర్పూర్ (టి) బీసీ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు .

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ స్వచ్ఛంద బంద్

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** బీసీ రాష్ట్ర బంద్ లో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సూపర్ బజార్, బీజోన్ సెంటర్, శ్రీనివాస్ గార్డెన్, క్యాతనపల్లి క్రాస్ రోడ్ వరకు తిరుగుతూ బీసీ బందుకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వడ్లూల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులగణలో కులగననాలో రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉన్నారని తేల్చి వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పించే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బీసీ వ్యతిరేకులు కోర్టులో కేసులు వేసి బీసీ హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. చట్టసభలలో ఆమోదం పొందిన రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వ గవర్నర్ ఆలస్యం చేస్తున్నారన్నారు. బీసీ బంద్ కు స్వచ్ఛందంగా వాణిజ్య, వ్యాపార సంఘాలు, విద్యాసంస్థలు, వివిధ కుల సంఘాలు, ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేశారని, వారికి రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె



రాజు, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, నీలం శ్రీనివాస్ గౌడ్, మిట్ట సుధాకర్, గోపతి బానేష్, గోపు రాజం, కనకం వెంకటేశ్వర్లు, కురుమ సురేందర్, పలగిరి కనకరాజు, బత్తుల వేణు, బొద్దుల ప్రేమ్ సాగర్, మేకల శ్రీను, బత్తుల శ్రీను, రామ్ సాయి, నాగేష్, నారాయణ, రాజన్న, హరిప్రసాద్, గొల్ల మల్లేష్, బీమా మల్లేష్, రామస్వామి, కనుకుంట్ల కనకయ్య, పందిరి లింగయ్య, నేరెళ్ల చంద్రయ్య, కునరపు శివ, గుర్రం అనిల్, బింగి రమేష్, వ్యాపారస్తులు, కుల సంఘాల నాయకులు, గద్దరగడి అమ్మ గార్డెన్ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బీసీ బంద్

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** బీసీ రాష్ట్ర బంద్ లో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం సిపిఐ పార్టీ, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోర్టు స్టేను రద్దు చేయాలని బీసీ రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీల జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో అన్ని పార్టీలు బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి గవర్నర్ కు పంపిన గవర్నర్ ఆమోదం తెలకపోవడం బిజెపి కుట్ర అని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రాంత బిజెపి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి బీసీ బిల్లు పార్లమెంట్లో పెట్టి ఆమోదం తెలిపాలని డిమాండ్ చేశారు. బీసీ బందుకు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి అందులో పాల్గొన్న వర్తక సంఘం, విద్యాసంస్థలు, వివిధ కుల సంఘాల వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ



కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లిపౌల్, కదండి సాంబయ్య, పార్టీ నాయకులు మెతుకుల రాజు, తోకల రాజన్న, మారేపల్లి రవి, పొటర్ల రాములు, కుక్క దేవానంద్, కర్నూరి రాయలింగు, బత్తుల మొగిలి, బోయపోతుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## లొట్టా ఫిష్ కేసులకు భయపడేది లేదు, ఎన్ని కేసులు నమోదు చేస్తా రని, ప్రశ్నిస్తున్న మా అన్న సూరన్న జర్నలిస్ట్....

**చింతల మానేపల్లి:అక్టోబర్ 18,(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానెపల్లి మండలంలోని మారుమూరు ప్రాంతంలో జన్మించిన గంగాపూర్ ప్రాంతంలో పుట్టిన మా అన్న సూరన్న అతను ప్రశ్నిస్తు,



ఎన్నో పాలిటిక్స్ ఉద్యమాలు చేస్తూ, ప్రజలను చైతన్య ము చేస్తూ, వాస్తవవార్తలు వెలికి తీస్తూ సామాన్య ప్రజలకు న్యాయం చేస్తున్నందున ఇది జీర్ణించూ కోలేని కబ్జా దారులు తప్పుడు, అక్రమ కేసులు బానైంచిన కేసులకు భయపడేది లేదని అన్నారు. కొన్ని పోలీస్టేషన్లో అక్రమ కేసులలో ఇరుక్కున్నారు. అది ఎవరి పుణ్యమో భగవంతుడు బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పేదవాళ్లకు అందరికీ కూడా చట్టాలను రాసి ఉన్నాయని, వాస్తవాలను తెలుసుకొని ఏ అధికారులు అయినా కేసులను నమోదు చేయాలి. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎంతమంది జర్నలిస్టులు ప్రశ్నించే వాళ్లపై అక్రమ కేసులను నమోదు చేసి వాళ్ళ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తారు భారత రాజ్యాంగంలో ఉన్న చట్టాల మీద ఏ అధికారులకైన అవగాహన ఉన్నదా అని ప్రశ్నిస్తున్న సూరన్న సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ (4)(1)(బి) సెక్షన్ మీద పోలీసు అధికారులకు అవగాహన ఉన్నదా అని నవ్వుతూ ప్రశ్నిస్తున్న సూరన్న,ఇంకా ముందుకు సాగుతుంది జర్నలిజం, వెనుకకు తగ్గదు. మీ లాంటి మూరు?ల వాళ్లే పేదలు కష్టాలు అనుభవిస్తున్నారని ఏద్దేవా చేశారు. ఇకనైనా మారండి అని భూ కబ్జా దారులను హెచ్చరించారు.

# పట్టుబడిన గుడి దొంగలు

**- అమ్మవారి ఆభరణాలు, నగదు స్వాధీనం**

**చెన్నూరు అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** ఇటీవలే భీమారం మండల కేంద్రంలోని లక్ష్మీ దేవర ఆలయంలో జరిగిన దొంగతనాన్ని పోలీసులు చేదించి శనివారం రోజున విలేఖరుల సమావేశంలో శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ వివరాలు వెల్లడించారు. గోదావరిఖనికి చెందిన సిరికొండ లక్ష్మణ్, మహారాష్ట్రలోని చున్నాల గ్రామం చంద్రపూర్ జిల్లాకు చెందిన కాకట్ల కేశవరెడ్డి అనే ఇరువురు వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నారని, ఇందులో భాగంగానే 15వ తేదీ అర్ధరాత్రి భీమారం మండల కేంద్రంలోని లక్ష్మీదేవరా ఆలయ తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారని, గుడి నిర్వాహకుడు అన్నవేన సారయ్య ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాలు ఆధారంగా దొంగలను గుర్తించామని, దొంగల వద్ద నుండి అమ్మవారి ముక్కుపుడక, రెండు వెండి గొలుసులు, 1కిలో 900గ్రాముల కరిగించిన వెండి, 3వేల 610రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. అనంతరం నిందితులను రిమాండుకు తరలించి, ఎస్సైలు శ్వేత, సంతోష్, కానిస్టేబుల్లు కిరణ్, నజీర్ లను సీఐ వేణు చందర్ అభినందించారు.





## ప్రతి భాదితులకు అండగా ఉంటాం..

పార్వతి రాజేష్, సీనియర్ జర్నలిస్టు

**చెన్నూరు అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** నాయకులు, అధికారులతో పీడింపబడుతున్న భాదితులకు అండగా ఉంటామని సీనియర్ జర్నలిస్టు పార్వతి రాజేష్ పేర్కొన్నారు. ఇటీవలే అధికారపార్టీ నాయకుల వేధింపులకు గురై ఆత్మహత్యకు పాల్పడిన ఏట మధుకర్ కుటుంబానికి 42వేల 5వందల రూపాయల ఆర్థిక సాయం తోటి జర్నలిస్టులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్బంగా పార్వతి రాజేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిస్కారానికి కృషి చేస్తూ, మండలంలో ప్రశ్నించే గొంతుక లాంటి ఏట మధుకర్ ఆత్మహత్య బాధాకరమని, మధుకర్ ఆత్మహత్యకు కారకులైన వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకునేవరకు జర్నలిస్టులమంతా ఏకమై మధుకర్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తమ భాద్యతను నిర్వర్తిస్తామని ఆయన అన్నారు. నిస్వార్థంగా సేవ చేస్తూ, మధుకర్ వలే ప్రజా సమస్యల పరిస్కారానికి పాటు పడేవారు ఎందరో ఉన్నారని, అలాంటి వారెవరూ పెత్తందారుల చేతుల్లో పీడింపబడినట్లయితే ఇకమీద తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, అలాంటి వారి పక్షాన నిలిచి పోరాడేందుకు నిఖార్సైన జర్నలిస్టులు మన సమాజంలో ఉన్నారనే విషయాన్ని గుర్తించి భాదితులు వారి సమస్యలను 99897 88438, 95054 85656 నెంబర్లకు కాల్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని రాజేష్ సూచించారు.

## క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలి

వైద్యాధికారి డాక్టర్ జాహ్నవి

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ బీజోన్ సెంటర్ స్థానిక శిశు మందిర్ పాఠశాలలో మందమర్రి దీపక్ నగర్ వైద్యధికారి డాక్టర్ జహ్నవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.



ఈ శిబిరంలో క్షయ, బీపీ, సుగర్ టెస్ట్ లు నిర్వహించి సుమారు వందకు పైన రోగులను పరీక్షించి మెరుగైన వైద్యం నిమిత్తం 40 మంది రోగులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జాహ్నవి మాట్లాడుతూ క్షయ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాధి ప్రాథమిక దశలోనే చికిత్స పొంది రెగ్యులర్గా మందులు తీసుకుని, సరైన పౌష్ఠికాహారం తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చన్నారు. వ్యాధి లక్షణాల్లో ముఖ్యంగా రెండు వారాలకు పైగా దగ్గు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధి, వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికీ వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గమని అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులే కాకుండ వారి కుటుంబ సభ్యులు తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జహ్నవి, సూపర్వైజర్ సురేఖ, టీబీ సూపర్వైజర్ కుమార్, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన సమీక్ష అకడమి చిన్నారులు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** అక్టోబర్ 17 న జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 14 అండర్ 17 యోగ బాల బాలిక పోటీలు పాఠశాల క్రీడా సమాఖ్య మంచిర్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఇంధనపల్లిలో అక్టోబర్ 17న నిర్వహించడం జరిగింది. ఈ జిల్లా స్థాయి పోటీలు యాదయ్య, ఎస్జిఎఫ్ సెక్రెటరీ ఎండి యాకూబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజేందర్, నిర్వాహక కార్యదర్శి శివనూరి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో రామకృష్ణాపూర్ పట్టణంలోని బిఎల్ ఆల్ఫా కాన్వెంట్ హై స్కూల్ కి చెందిన చిన్నారులు సమీక్ష యాడ్స్ అకాడమీ నందు శిక్షణ పొంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బహుమతులు గెలుచుకున్నారని సమీక్ష అకాడమీ చైర్పర్సన్ ఈ.మెర్సీ రాణి తెలిపారు. అండర్ 14 విభాగంలో ఈ.సమీక్ష ఆర్టిస్ట్ సింగిల్ ప్రథమ స్థానం, రిథమిక్ ఫెయిర్ ప్రథమ స్థానం, ట్రెడిషనల్ తృతీయ స్థానం, బి.వర్షిత ట్రెడిషనల్ ద్వితీయ స్థానం, ఏ.పాలస ఆర్టిస్ట్ సింగిల్ ద్వితీయ స్థానం, తవక్కల్ స్కూల్ కీ చెందిన శ్రీ వైష్ణవి రిథమిక్ ఫెయిర్ ప్రథమ స్థానం, కే.ఐశ్వర్య రిథమిక్ ఫెయిర్ ద్వితీయ స్థానం, టి.ఎస్ మోడల్ స్కూల్ కి చెందిన



బి.అక్షయ అండర్ 17 ఆర్టిస్ట్ సింగిల్ ప్రథమ స్థానం, ట్రెడిషనల్ ప్రథమ స్థానం బి.సాయి అండర్ 14 ఆర్టిస్ట్ సింగిల్ ప్రథమ స్థానం, ట్రెడిషనల్ ద్వితీయ స్థానం, టీ.అభిజ్ఞ అండర్ 14 ఆర్టిస్టిక్ పెయిర్ ద్వితీయ స్థానం లో జోనల్ కి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరిని బి.ఎల్.ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ బెస్సి, తవక్కల్ స్కూల్ హెచ్ఎం రామకృష్ణ నాయక్, టి.ఎస్ మోడల్ స్కూల్ హెచ్ఎం సారా తస్మీన్ చిన్నారులను, వీరికి శిక్షణ అందించిన యోగా కోచ్ సమీక్ష అకాడమీ చైర్పర్సన్ ఈ.మెర్సీ రాణి ని, చిన్నారుల తల్లిదండ్రులను అభినందించడం జరిగింది.

## మండల కేంద్రంలో తెలంగాణ బిసి బంద్ విజయవంతం

**సారంగాపూర్ అక్టోబర్ 18 (ప్రజాజోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బిసి నాయకుల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతు బిసి లకు 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని తెలంగాణ బంద్ బిసిల హక్కుని 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని బిసి లను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం,రాజకీయ,విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని,ఈ ఉద్యమం బీసీల న్యాయహక్కుల కోసం,ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు కలసి బీసీల సాధనలో భాగస్వాములై కలిసికట్టుగా బిసిల రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య, అడెల్లి టెంపుల్ చైర్మన్ సింగం భోజ



గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, మాజీ అడెల్లి చైర్మన్ ఉట్ల రాజేశ్వర్,స్వర్ణ ప్రాజెక్టు చైర్మన్ ఓలత్రి నారాయణ రెడ్డి,అడెల్లి డైరెక్టర్ బట్టు భోజన్న,మండల నాయకులు పోతారెడ్డి నర్సారెడ్డి, ఓలత్రి రాజారెడ్డి, అట్లా ముత్యం రెడ్డి,వంగ ప్రభాకర్ రెడ్డి,చాబత్తుల రమణ, కేకే రావు బజార్ నర్సయ్య సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ కార్యక్రమంలో పాల్గొన్న ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాజీరావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాజోతి):** తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు , ఓ బి సి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ ఆదేశాల మేరకు రాష్ట్ర బంద్ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాజీరావు, ఓబీసీ సభ్యులు రావుల పోశెట్టి మల్లేష్ బైంసా బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రామ్ కౌన్సిలర్ గౌతం పాల్గొని తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్ సుంకేటా పోశెట్టి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 శాతం బీసీ ఉన్న ఈ తెలంగాణ సమాజంలో రాజకీయాల్లో సరైన ప్రాధాన్యత లభించడం



లేదని, సామాజిక సమతుల్యత పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా తెలపడం జరిగింది, అలాగే 42% రిజర్వేషన్లు సాధించేంతవరకు ఈ ఉద్యమం ఆగే ప్రసక్తి లేదని అన్నారు.

## ప్రమాదవశాత్తు స్వర్ణ వాగులో పడి వ్యక్తి మృతి

**సారంగాపూర్ అక్టోబర్ 18 (ప్రజాజోతి):** ప్యారామూర్ గ్రామానికి చెందిన పగుడపు భోజన్న 59 గత కొన్ని సంవత్సరాల నుండి మతిస్థిమితం బాగాలేక గ్రామంలో తిరుగుతున్నాడని అతని ఆరోగ్య పరిస్థితి చూసి అతని అక్క బోరిగాం గ్రామానికి 3 రోజుల క్రితం ఇంటికి తీసుకునిరాగా మృతుడు సాయంత్రం నుండి కనపడలేదు.. మృతుడు మానసిక పరిస్థితి బాగాలేక బోరిగాం గ్రామ శివారు స్వర్ణ వాగు వైపు వెళ్లిన అతను ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయాడని కేసు నమోదు చేసుకొని మృతదేహమును ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి పంచనామా కొరకు తరలించమని అన్నారు.



# బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి దివ్యాంగుల సంఘం సంపూర్ణ మద్దతు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాజోతి):** తెలంగాణ రాష్ట్రం బీసీ బందు పిలుపుమేరకు ఈరోజు తెలంగాణ దివ్యాంగుల పురన వాస ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కొరకు సంపూర్ణ మద్దతు తెలపమని 42 శాతం బీసీ రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు పెట్టి 42 శాతం ఆమోదించాలని తెలంగాణ రాష్ట్రమంతా అన్ని వర్గాల ప్రజా సంఘాలు మద్దతు తెలపడం జరిగిందని అదేవిధంగా దివ్యాంగుల ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని షాపులు బస్సులు అన్ని బంద్ చేయడం ర్యాలీ నిర్వహిస్తూ బంద్ చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న జిల్లా అధ్యక్షులు తెనుగొండ




ముత్యం ప్రధాన కార్యదర్శి కే భగవాన్ కోశాధికారి టీ భూమేష్ సముద్రల సత్యనారాయణ పాల్గొన్నారు.

# బంద్ సందర్భంగా స్పెషల్ ఫోకస్ టూ ఆర్టీసీ స్టాఫ్, ఆదిలాబాద్ డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి.

**మావాలా అక్టోబర్ 18 (ప్రజ్యాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలోని డిపో కార్యాలయంలో తెలంగాణ బంద్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా టీజీస్ ఆర్టీసి డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి ఆర్టీసి ఉద్యోగులకు ప్రత్యేక సూచనలు తెలిపారు ప్రస్తుతం పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బస్సులను నడుపుతూ ఎక్కువ ఆదాయం తెచ్చే దిశగా కండక్టర్ డ్రైవర్స్ వారి సహాయ సహకారాలు అందించే దిశగా ప్రయాణం సాగించాలని తెలిపారు,ఆర్టీసి నిరంతరం ఉద్యోగుల యొక్క ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెడుతుందని సూచించారు ఉద్యోగ విషయంలో చాలా ఉదారతాను చాటుతూ ప్రతి ప్రయాణికుని పట్ల మర్యాద నడుచుకోవాలని, ప్రస్తుతం ఆర్టీసీ యొక్క టికెట్ ధర 10 రూపాయలు పెంచిన నప్పటి ప్రయాణికులు మనకు సహకరిస్తున్నారని మనం మరింత ప్రయాణికులతో అవినాబావ సంబంధాలను ఏర్పార్చుకోవడం వలన"సరైన సమయంలో ప్రయాణికుడి గమ్యం చేర్చడం"వల్ల ఎక్కువ ప్రయాణికులు ఎక్కి అధిక లాభాలు వచ్చే అవకాశాలు ఉంటాయి డిపో మేనేజర్ తెలిపారు సామాన్య ప్రయాణికుల్లో సైతం పూర్తి భద్రతతో కూడిన ప్రయాణం ప్రయాణికులే




లక్ష్యంగా ఆర్టీసి ముందుకు అడుగులేస్తుంది అని డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి తెలిపారు, ప్రతి టికెట్ పై వాళ్ళు ఇచ్చే ప్రతి పది రూపాయలు మన డిపో అదయానికి అభివృధికి తొర్పాడుతాయని నిరంతరం ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల దృష్టి సాధించాలని ఆరోగ్యం బాగుంటేనే ఆదాయాన్ని సాధించగలమని డిపో మేనేజర్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి,సి.ఐ రాజశేఖర్, ఏమ్ ఏఫ్ శ్రీకర్ మరియు సేఫ్టీ వార్డెన్ విష్ణు తుకరం ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పొలంబాట

- రైతుల సమస్యల పరిష్కారం కోసమే పొలంబాట
- విద్యుత్ విషయాలపై రైతులకు అవగాహన కల్పన
- రైతులు పలు సమస్యల విన్నపం
- బోథ్ విద్యుత్ శాఖ

**బోథ్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని ధన్నూరు గ్రామంలోని రైతుల పంట పొలాల క్షేత్రాలను శనివారం విద్యుత్ శాఖ అధికారులు పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ సమస్యల పరంగా ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఈ పొలం బాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతుల నుండి విద్యుత్ సమస్యలను గూర్చి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు రైతులు పాత విద్యుత్ తీగలను తొలగించి, నూతన తీగలను బిగించాలని, అలాగే 11 కెవి ఫీడర్ ను ఏర్పాటు చేయాలని విన్నవించినట్లుగా తెలిపారు. దీంతో సమస్యను సానుకూలంగా విన్న అధికారులు అతి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లుగా పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యుత్ కంచెలకు కరెంటును ఎట్టి పరిస్థితిలోనూ పెట్టవద్దని ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ, ఇదన్న, ఏ ఈ, శ్రావణ్, లైన్ మెన్, ఏ రెడ్ల కిరణ్, దన్నూరు బి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.






# పలు కుటుంబలకు మంత్రి వివేక్ వెంకటస్వామి పరామర్శ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ 16వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు కట్ల రమేష్ మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పరామర్శించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి రాజయ్య, మహంకాళి శ్రీనివాస్ లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు, ఎర్రబెల్లి రాజేష్, రామస్వామి, కనుకుట్ల కనకయ్య, రామ్ సాయి, సరేష్, వెంకట్ రెడ్డి, గోళ్ళ మల్లేష్ తదితరులు వున్నారు.

# జిల్లాలో అక్రమ కట్టడాలు

### కలెక్టర్ ఆధ్వర్యంలో కూల్చివేయడంతో అక్రమార్కుల గుండెల్లో దడ

**ఖానాపూర్ అక్టోబర్ 18( ప్రజా జ్యోతి ):** జిల్లా కేంద్రంలోని దివ్య నగర్ లో అక్రమ నిర్మాణాలను కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ మున్సిపల్ అధికారులు బుల్లజాడ్లతో కూల్చివేయడంతో ప్రభుత్వ ఇతరత్రా భూములు కాజే చేసిన అక్రమార్కుల గుండెల్లో దడరేగుతుంది ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోనూ వాగులు వంకలు కాలువల చెరువుల కుంటల పరివాహక ప్రాంతాల్లో అక్రమనకు గురై నట్టు పలు ఆరోపణలు కలెక్టర్కు గతంలో చేసిన సందర్భాలు ఉన్నాయి అయితే జిల్లా కేంద్రంలో బి జె ఎల్ పి నేత నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి స్వయంగా ఫిర్యాదు చేయడంతో ఓ బడా ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుని ఆధీనంలో కబ్జాయినా దాన్ని నిర్ధాక్షణంగా కూల్చివేత జిల్లాలోని ఖానాపూర్,నిర్మల్ ముధోల్, నియోజకవర్గ అక్రమ భూస్వాముల్లో భయాందోళనలు చెల్లరేగుతున్నాయి ఈ దర్మల జిల్లాలోని పలు ప్రాంతాల పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను దుమ్ము దులిపి ఇదే తరహాలో గ్రామాల స్థాయిలోని పంచాయతీ కార్యదర్శి రెవెన్యూ శాఖలతోపాటు మున్సిపాలిటీల్లో రెవెన్యూ మున్సిపాలిటీల ఆధ్వర్యంలో దాడులు జరిగే అవకాశం ఉందని అక్రమార్కులు బయకంపితులు అవుతున్నారు వాస్తవానికి హైడ్రాతరహాలో పూర్తిస్థాయి ప్రభుత్వ పరంగా విచారణలు జరిపించి ఇరిగేషన్ ఫారెస్ట్ తో పాటు ప్రభుత్వ భూములను గుర్తించి ఆక్రమించిన అక్రమదారులను గుర్తించి ఆ వ్యక్తుల్ని కఠినంగా చట్ట పరంగా శిక్షలు అమలు చేసి ప్రభుత్వాస్తులను స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ప్రజలు కోరుతున్నారు



# జిల్లాలో పత్తి కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి

**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** జిల్లాలో పత్తి కొనుగోలు, కౌలు రైతుల నమోదును పగడ్బందీ గా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుం డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తి కొనుగోళ్లు, కౌలు రైతుల నమోదు, క్రాప్ బుకింగ్, పంట నష్టం అంచనాల పై మండల వ్యవసాయ అధికారులు, వ్య వసాయ విస్తరణ అధికారుల తో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల కు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా వ్యవసాయ కార్యకలా పాలు సజావుగా కొనసాగేందు కు ప్రతి మండల స్థాయిలో స మన్వయం పెంచాలని సూచిం చారు. కపాస్ కిసాన్ స్లాట్ బు కింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేసి, రైతుల సౌకర్యం కో సం అవసరమైన సాంకేతిక స హకారం అందించాలని ఆదే శించారు. కౌలు రైతుల నమో దులో ఎటువంటి నిర్లక్ష్యం చో టు చేసుకోకుండా పర్యవేక్షణ ను బలోపేతం చేయాలని, అ ర్హులైన ప్రతి రైతు వివరాలు ఖ చ్చితంగా నమోదు చేయాలని సూచించారు. పత్తి కొనుగో లు కేంద్రాల్లో తూకం, రవాణా, చె ల్లింపు వంటి ప్రక్రియలపై ప్రత్యే క



శ్రద్ధ చూపాలని, మార్కెట్ యార్డ్ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచే యాల ని కలెక్టర్ ఆదేశించారు. రైతు లకు ఎలాంటి ఇబ్బందులు త లెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవలి కురిసిన వర్షాల కార ణంగా పంట నష్టాలు సంభ వించిన ప్రాంతాల్లో అంచనాలు నమోదు చేసి, రైతులకు ప్రభు త్వ సహాయం అందేలా చర్య లు తీసుకోవాలని కలెక్టర్ స్ప ష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి శ్రీధర్, ఏడి మార్కెటింగ్ గ జా నంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడలో బిసి బంద్ విజయవంతం

బీసీ సంఘాల ఆధ్వర్యం లో ధర్నా

**ఇచ్చోడ , అక్టోబర్ 18,( ప్రజా జ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శనివారం అది లాబాద్ జిల్లా ఇచ్చోడ మండ ల కేంద్రంలో బంద్ విజయవం తమైంది. శనివారం ఉదయం బీసీ సంఘం నాయకులు ఇచ్చోడ లోని వీధులలో తిరు గుతూ దుకాణాలు తెరవకుం డా మూసి వేయించారు. ఈ బంద్ కు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూర్తి మద్దతు ప్రక టించి బంద్ లో పాల్గొన్నారు. బంధ్ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీసీ సంఘం ఆధ్వ ర్యంలో నాయకులు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వ హించారు. ఈ సందర్భంగా బీ సీ సంఘం మండల అధ్యక్షు డు, ప్రధాన కార్యదర్శి నరాల రమణయ్య పిల్లి నరేష్ లు మాట్లాడుతూ 42 శాతం రిజ ర్వేషన్ లు అమలు పరచ కుం టే తమ ఉద్యమము తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రిజ ర్వేషన్లు తమ హక్కు అని, రిజ ర్వేషన్లు అమలు పరిచే బాధ్య త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే నని అన్నారు. దేశానికి స్వా తంత్రం వచ్చి 70 సంవత్సరా లు గడుస్తున్నా ఆర్థికంగా, రా జకీయంగా, సామాజిక రంగా లలో అగ్ర వర్ణాల పెత్తనం కొన సాగుతుందని, జనాభాలో 56% ఉన్న బీసీలకు మొండి చేయి దక్కుతుందని వారు ఆ వేదన వ్యక్తం చేశారు. బీసీల ఉద్యమం ఇది ప్రారంభమైంద ని ఇక ఈ ఉద్యమము దేశవ్యా ప్తంగా కొనసాగి దేశంలో బీసీల రాజ్యాధికారం రావాల్సిందని వారు అన్నారు. ఈ కార్యక్రమా నికి సంఘీభావం ప్రకటించి రా స్తా రోకోలో భారత రాష్ట్ర



సమి తి మండల అధ్యక్షుడు ఏనుగు కృష్ణారెడ్డి, బిజెపి మండల అ ధ్యక్షుడు తెహెరె రమేష్, కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం నారాయణరెడ్డి, ధర్మ స మాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నేల లక్ష్మణ్, బహుజన స మాజ్ పార్టీ మండల అధ్యక్షు డు పోశెట్టి ,న్యాయవాది దమ్ము పాల్, ప్రైవేట్ పాఠశాలల అ సోసియేషన్ అధ్యక్షుడు బద్దం పురుషోత్తం రెడ్డి, బీసీ సంఘం నాయకులు గాడ్గే సుభాష్, మే రాజ్ అమ్మద్, మాధవరావు ఆ మ్టే, కదం బాబారావు పటేల్, అంబేకార్ పాండు రంగ్, అబ్దు ల్ అజీజ్, వెంకటేష్, సామల సుదర్శన్, బాలాజీ, గణేష్, న రాల రవీందర్, బలగం రవి, జాదవ్ కిరణ్, ముండే పాండు రంగ్, జాదవ్ రాము, పాన్ ప ట్టే సుభాష్, లక్ష్మణ్ చారీ, శ్రీని వాస్ యాదవ్, ఖదీర్ తది త రులు పాల్గొని బీసీ రిజర్వేషన్ లను అమలు చేయాల్సిన బా ధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ ఉద్యమంలో తమ వంతు పూ ర్తి మద్దతు, సహకారం అందజే స్తామని బిజెపి, కాంగ్రెస్, బీఎ స్పీ, ధర్మ సమాజ పార్టీ, ఎంఐ ఎం పార్టీ, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ ప్రవీణ్ కు మార్ నాయకులు తెలిపారు.

## 21న రాయగూడలో దండారి ఉత్సవాలు

**ఇచ్చోడ, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** ఈనెల 21న సిరికొండ మండ లంలోని రాయిగూడ గ్రామంలో ఘనంగా దండారి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రామస్తు లు తెలిపారు. ఈ మేరకు శని వారం ఆదిలాబాద్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ లను కలిసి దండారి ఉత్సవాలకు రావాలని ఆహ్వా న పత్రిక అందజేస్తూ విజ్ఞప్తి చే శారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ లని మ ర్యాద పూర్వకంగా రాయి గూ డ గ్రామస్తులు కలిసి విన్నవిం చారు. సిరికొండ మండలంలో ని రాయి గూడ గ్రామంలో దీ పావళి సందర్భంగా ఈ నెల 21న మంగళవారం



ఉదయం 12 గంటలకు రాయిగూడ గ్రా మంలో గుస్సాడీ దండారీ ఉ త్సవాలకు హాజరు కావాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రా జర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ లని కోరగా వారు దాని కి అంగీకరించినట్లు గ్రా మస్తు లు తెలిపారు.

# జాతీయస్థాయిలో గుర్తింపు రావడం సంతోషకరం

ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆ ది కర్మయోగి, దత్తి ఆబాజన భాగీదారి పథకాలను ఆదిలా బాద్, కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలలో సమర్థవంతం గా అమలు చేసి జాతీయ స్థా యిలో గుర్తింపు పొందడం సం తోషంగా ఉందని ఉట్నూర్ స మగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గు ప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివాసి వ్యవహారాల మంత్రి త్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢి ల్లీ లోని విజ్ఞాన్



భవన్ లో ఈ నెల 17న నిర్వహించిన జాతీ య సదస్సులో ఆది కర్మయోగి అభియాన్ క్రింద ఆదిలాబాద్ జిల్లాను అగ్ర జిల్లాగా, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉ ట్నూర్ ను ఉత్తమ ప్రదర్శన చే సిన సంస్థగా, ధర్తీ జన పథకం క్రింద ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలు అగ్ర జిల్లాలుగా ఎంపిక అయ్యాయ ని తెలిపారు. గిరిజన గ్రామాల విజన్ 230 ప్రక్రియలో అభివృ ద్ధి చెందుతున్న నూతన పరిపా లన నమూనాలను ప్రదర్శించ డం జరిగిందని, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి భారత రాష్ట్రప తి హాజరు కాగా 17 లైన్ మం త్రి త్వ శాఖలకు చెందిన యూ నియన్ క్యాబినెట్ మంత్రులు, క్యాబినెట్ కార్యదర్శి, కేంద్ర ప్ర భుత్వ ఉన్నతాధికారులు, రా ష్ట్రాల ప్రతినిధులు, ఆదివాసీ సంక్షేమ సంస్థల ప్రతినిధుల స మక్షంలో కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారని తెలి పారు. ఆదివాసి సంక్షేమ పథ కాలు, జీవనోపాధి కార్యక్రమా ల అమలులో చూపిన ఉత్తమ పద్ధతులు, లబ్ధిదారుల విజ యకథలు, సమాజం ఆధారం గా రూపొందిన సృజనాత్మక కార్యక్రమాల ద్వారా సాధించిన ప్రగతి ఫలితాలను అందించి దని తెలిపారు. ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలు ఆదివాసీ సమాజా అ భ్యున్నతికి, పరిపాలనకు, గ్రా మస్థాయి అభివృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యతను ఈ విజయం ప్ర తిబింబిస్తుందని సంతోషం వ్య క్తం చేశారు. ఈ జిల్లాలలో ఆది వాసి సంక్షేమ కార్యక్రమాల అ మలులో అధికారులు, సిబ్బం ది చేసిన విశిష్ట కృషికి ఫలితం దక్కిందని అభినందించారు.

# ఈవీఎం ల గోదామును పరిశీ లించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవిఎం) గోదా ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివా రం పరిశీలించారు. ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీ లో భాగంగా కలెక్టర్ గోదాం లో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థ, అగ్నిమాప క పరికరాల లభ్యత, విద్యుత్ వ్యవస్థ, యంత్రాల నిల్వ విధా నం తదితర అంశాలను సమీ క్షించారు.ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ ఈవిఎం లు అత్యంత భద్రతతో సంరక్షించ బడాలని, గోదాం పరిసర ప్రాం తంలో అనధికారిక ప్రవేశం జర గకుండా కఠిన చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. యం త్రాల రికార్డులు సక్రమంగా నిర్వహిస్తూ,అవసరమైనప్పుడు సులభంగా గుర్తించగలిగే విధంగా వర్గీకరణ చేయాలని సూచించారు. అదేవిధంగా గో దాం వద్ద అగ్నిమాపక పరికరా లు సమయానికి పనిచేస్తున్నా యా, భద్రతా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారా అనే విషయా లను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీ ఓ స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచాపూల, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్ తో పాటు ఎన్నికల విభాగం సి బ్బంది, తదితరులు పాల్గొన్నా రు.



# పార్డి (కే )లో ఘనంగా దండారి ఉత్సవాలు

**బజార్ హత్నూర్, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని పార్డి(.కే) గ్రామంలో దండారి ఉత్సవాలు శనివారం రోజు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా జరుపుకునే ఈ దండారి పండుగకు గ్రామంలోని గుస్సాడి బృందం అతిథులుగా వచ్చినటువంటి వేరే గ్రామాల గుస్సాడి బృందాలు,గ్రామ పెద్దలు,యువతీ యువకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ దండారి ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు అని.. పూజారులు మాత గంగమ్మ, మహాలక్ష్మీ, దేవతలకు ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలు సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు.అనంతరం గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదవితరణ



చేశారు.గ్రామంలోని పెద్దలు, మహిళలు, చిన్నారులు, యువతీయువకులు అందరూ ఉత్స వంలో పాల్గొన్నారు. దండారి ఉత్సవాలు గ్రామ ఐక్యతను, ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించే విశిష్ట వేడుకగా నిలిచాయి..

## గిరిజన గ్రామాల్లో ఎంప్లి, సౌండ్ బాక్సులు కానుకగా అందించిన మాజీ ఎంపీపీ తుల.శ్రీ నివాస్.



**బజార్ హత్నూర్,అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)::** ఆదిలాబాద్ జిల్లా సొనాల మండలంలోని కేశవ్ గూడ, మహాదు గూడ గ్రామాల్లో శనివారం రోజు పర్యటించిన బోథ్ మాజీ ఎంపీపీ తులశ్రీనివాస్, " తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ"అధ్వర్యంలో గిరిజన గ్రామాల్లో దండారి దీపావళి పండుగ సందర్భంగా గ్రామస్తుల కోరిక మేరకు ఎంప్లి ,సౌండ్ బాక్సులు కొని కానుకగా అందించారు. సందర్భంగా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజనులు ఎంతో సంతోషంగా ఉండేవారని,వారి సంస్కృతిని గుర్తించి ప్రతి గిరిజన గుడాలకు 10 వేలరూపాయల చొప్పున దీపావళితోఫా కింద చెక్కులను అందించే వారన్నారు. ఈ రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు దండారి ఉత్సాహం కోసం చెక్కులు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సమయానికి రైతు బంధు, కెసిఆర్ కిట్టు ఇలాంటి సౌకర్యాలు ఉండేవని దీని ద్వారా గిరిజనుల కుటుంబాల్లో సంతోషం ఉండేదని అన్నారు. అదేవిధంగా రైతులు పండించిన మొక్కజొన్న, సోయాబీన్ పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం లో సరైన గిట్టుబాటు ధరలు లేకపండుగను అంతంత మాత్రమే జరుపుకోవాల్సిన పరిస్థితి వస్తుందని గిరిజనులు ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. గిరి పుత్రులు గుస్సాడి వేషధారణలో సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు. శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్, యువ నాయకులు ఇర్ల అభిలాష్, యల్లసుధీర్ రెడ్డి , తులహరీష్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భీంరావు పాటిల్, ఆసిఫ్ షేక్, కేశవ్ గూడ, మాధవ్ గూడ పటేల్ లు కోవలక్ష్మణ్, కోవ లాల్ సాబ్, ఆత్రంజాతు, గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

# బంద్ సక్సెస్

వంచి మరీ రా బోయే శీతాకాల పార్లమెంటులో సమావేశాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి, రాజ్యాంగంలోని షెడ్యూ ల్ 9 నీ చట్ట సవరణ చేసే హ క్కు కేవలం పార్లమెంటుకు మా త్రమే ఉందని,ఇలా షెడ్యూల్ 9 నీ చట్ట సవరణ చేస్తేనే బీసీ రిజర్వేషన్ లు సాధ్యం అవుతా యని ఆయన తెలిపారు. బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లు ఆమోదించి చట్టంగా మారేంత వరకు రాష్ట్రంలో బీసీ ఉద్య మం కొనసాగుతుందని తెలిపారు.

# ఘనంగా దండారి ఉత్సవాలు

**బోథ్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** సోనాల మండలంలోని పార్డి.కే గ్రామంలో దండారి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా జరుపుకునే ఈ దండారి పండుగకు గ్రామంలోని గుస్సాడి అతిథులుగా వచ్చినటువంటి వేరే గ్రామాల గుస్సాడి బృందాలు,గ్రామ పెద్దలు,యువతీ యువకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ దండారి ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు అని..పూజారులు మాత గంగమ్మ,మహాలక్ష్మీ,దేవతలకు ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.అనంతరం గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.గ్రామంలోని పెద్దలు, మహిళలు,చిన్నారులు, యువతీయువకులు అందరూ ఉత్సవంలో పాల్గొన్నారు.దండారి ఉత్సవాలు గ్రామ ఐక్యతను, ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా వేడుకలు నిలిచాయి.







# గిరిజన విద్యార్థికి ల్యాప్ ట్యా ప్‌ల పంపిణీ

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** జైనూర్ మండలంలోని గిరిజన విద్యార్థి కి ల్యాప్ టాప్ పంపి ణీ చేయడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉ ట్నూరు ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా తెలిపారు. శని వా రం నాడు ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో ఉన్నత విద్య కో ర్సులలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థి జైనూర్ మండలం దబోలి గ్రా మానికి చెందిన మెస్రం జగన్ కుమార్ కు ప్రోత్సాహకంగా ల్యాప్ ట్యాప్ అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికా రి మాట్లాడుతూ గిరిజన విద్యా ర్థులు ఉన్నత విద్యలో తమ ప్ర తిభ కనబరిచి ఆదర్శంగా నిల వాలని సూచించారు, సివిల్ స ర్వీస్ చదవుల కొరకు వారి త ల్లి దండ్రుల సమక్షంలో పై చదు వుల నిమిత్తం ల్యాప్ టాప్ గిరి జన విద్యార్థికి అందించడం జ రిగిందని తెలిపారు. విద్యార్థు లు కష్టపడి చదివి ఉన్నత ల క్ష్యాలను ఎంచుకొని పట్టుదల తో సాధించాలని ఆ కాంక్షించా రు. ఈ కార్యక్రమంలో సంబంధి త అధికారులు తదితరులు పా ల్గొన్నారు.

# భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చ ర్యలు తీసుకోవాలి



**ఇచ్చోడ, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగం పై అనుచి త వ్యాఖ్యలు చేసిన ఆదిలాబా ద్ కు చెందిన ఓం ప్రకాష్ అనే వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ అంబేద్క ర్ మెమోరియల్ అసోసియే షన్ అధ్యక్షుడు రమేష్ సర్వా డే, కార్యదర్శి సోన్ కాంబ్లే కు మార్ డిమాండ్ చేశారు. శని వారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో అ ధ్యక్షులు రమేష్ సర్వాడే, కార్య దర్శి సొన్ కాంబ్లే కుమార్, అ డ్వకేట్ ధమ్మపాల్ గాయక్వా డ్, కృష్ణ సేంద్రీ, సంజీవ్ సర్వా డే, నాక్సైన్ న, సంజీవ్ కంబ్లె, గణేష్ గాయకంబ్లె, అర్జున్ భ గత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా సిఐ బండారి రాజు మాట్లాడుతూ వెంటనే కేసు నమోదు చేస్తామని అ న్నారు.



# బజార్ హత్నూర్‌లో బిసి బంద్ సంపూర్ణం,విజయ వంతం







**బజార్ హత్నూర్, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ప్రభు త్వాలు కల్లిబొల్లి మాటలతో కాలయాపన చేస్తూ వస్తున్నా యని, దశాబ్దాలుగా బిసిలు అన్యాయంకు గురి అవుతున్న నేపథ్యంలో బిసి లంతా ఐకమ త్యంతో ఏకమైజేఏసీ గా ఏర్ప డి శనివారం తెలంగాణ బిసి బంద్ కు పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు శనివారం బ జార్ హత్నూర్ మండలంలో స్వచ్ఛందంగా బంద్ పాటించా రు. బంద్ సంపూర్ణంగా విజయ వంతం అయింది. అఖిల పక్ష పార్టీలన్నీ బంద్ కు సహ కరిం చాయి. ఉదయం నుంచి వ్యా పార సంస్థలు, దుకాణాలు, కి ల్లికొట్టులు తెర్చుకోలేదు. రోడ్ల పై వాహనాలు తిరుగలేదు. సా యంత్రం వరకు అన్ని వాణిజ్య సముదాయాలు మూసి ఉం చారు. ఈ సందర్భంగా పోలీస్ లు బందోబస్త్ చర్యలు తీసు కొన్నారు.

# బిసి లకు 42శాతం రిజర్వేషన్‌అమలు చేయాల్సిందే.

**బిజెపి మండలఅధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్**



**బజార్ హత్నూర్, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** బిసిలకు చట్టపరంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజు బిసి రిజర్వేషన్ సాధనకై బిసి సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్ పిలుపుమేరకు బజార్హత్నూర్ బిజెపి అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిసి బిల్లుకు చట్టబద్ధత లేదని తెలిసి, కోర్టుకు వెళితే ఎన్నికలు రద్దవుతాయని తెలిసి బిసిలను అవమానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్ళిందని తీరా హైకోర్టు, సుప్రీంకోర్టు లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా తీర్పు రావడంతో పార్టీ పరంగా రిజర్వేషన్ ఇస్తామని వింతగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బిసి బిల్లుపై పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, బిజెపి 42 శాతం రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతును తెలుపుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పలువురు బిజెపి కార్యకర్తలు,నాయకులుపాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహనిర్మాణం కోసం స్థల పరిశీలన.



**బజార్ హత్నూర్, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** బజార్ హత్నూర్ మండలకేంద్రంలో ఎన్నో ఏళ్లుగా ఎస్ సీ బాలురకు సొంత వసతి గృహంలేక కిరాయి భవనంలో ఇబ్బంది పాలు అవుతున్నారు. ఈ విషయం పత్రికలలోప్రచురణ కు గురి అధికారులదృష్టికి వెళ్ళింది. ఈ మేరకు అధికారులు స్థలం కావాలని స్థానికనాయకులకు తెలిపారు. ఈ మేరకు శనివారం రోజు నాయకులు బజార్హత్నూర్ లోని జిల్లా పరిషత్ సెకండరీ7 పాఠశాల ఆవరణలో ఎస్ సీ బాలుర వసతి గృహ నిర్మాణం కోసం స్థలంను పరిశీలన చేశారు.ఇక్కడ వసతి గృహం కోసం అనుకూలంగా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జల్కె పాండురంగ్, ఆదిలాబాద్ జిల్లా గ్రంధాల యం సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, కళ్లెం విట్టల్,గవ్వల దేవేందర్, జాదవ్ గణేష్, గవ్వల రాజు, సయ్యద్ సల్మాన్, జాధవ్ రమేష్, బత్తిని కిషన్,జంగు బాబు, గొల్లనాగు రమేష్, చిట్టి బాబు, జంగుబాపు పరిశీలించారు.

# బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం మద్దతు తెలిపిన సుంకే ప్రభాకర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాజోతి):** మాదిగ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో బిసి రిజర్వేషన్ కొరకు సంపూర్ణ మద్దతు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకే ప్రభాకర్ మండిపడ్డారు. నిర్మల్ జిల్లా ఆర్టీసీ బస్సు డిపో కేంద్రానికి తెల్లవారుజామున నాలుగు గంటలకే చేరుకొని సంపూర్ణ మద్దతు ఇచ్చి బిసి రిజర్వేషన్ అమలుకు మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేసి అనంతరం కిరాణా,పెట్రోల్ బాంక్ వివిధ రకాల వ్యాపారస్తుల యజమానులకు 42 శాతం బీసీ రిజర్వేషన్ హక్కులను వారికి వివరించి దుకాణాలు బందు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కత్తి విష్ణు, ప్రధాన కార్యదర్శి దాసరి శివ, మామడ మండల అధ్యక్షులు చిట్యాల వినోద్, బీసీ సంఘం నాయకులు పొన్నం నారాయణ గౌడ్, భాస్కర్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు రవీందర్, దివ్యాంగుల ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛ పై దాడి సిగ్గుచేటు

**కడెం,అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సాక్షి దినపత్రికపై కక్షసాధింపు చర్యలు సిగ్గు చేటని అఖిల పక్ష పార్టీల నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక జర్నలిస్టులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.నకిలీ మద్యంపై సాక్షిలో వచ్చిన కథనాలకు సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి పై కేసులు నమోదు చేయడం సాక్షి కార్యాలయ పై దాడులు చేయడాన్ని ఖండించారు. మీడియా స్వేచ్ఛ హరించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమ కేసులతో బెదిరింపులకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేశారన్నారు.సాక్షి యాజమాన్యం, పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూషణం, జిల్లా నాయకుడు సతీష్ రెడ్డి, మల్లేష్, సునారికారి రాజేష్, వెంకన్న, లింగన్న,జర్నలిస్టులు రవీందర్, రమేష్, రంజిత్, వెంకటేష్, విజయ్, దశి తదితరులు ఉన్నారు.



# గ్రామాల్లో దండిగా గిరిజన సంప్రదాయ దండోరా సంబరాలు



**ఖానాపూర్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి ):** ఆదివాసి గిరిజన సాంప్రదాయాలకు సంస్కృతికి నిలయమైన దండోరా సంబరాలు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఆదివాసి గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నారు దీపావళికి ముందు వచ్చే ఈ సంప్రదాయాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదివాసీలు సాంప్రదాయాల్లో వేషధారణ చేసి ఆడుతూ పాడుతూ జరుపుకోవడం ప్రతి ఏడు ఆనవాయితీ కాగా ఈ సందర్భంగా ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలోని ఆదివాసి గుడాల్లో ఆనందంగా జరుపుకుంటున్నారు దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నదండలతో పాటు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం ఆనవాయతిగా నిలుస్తుంది ఏది ఏమైనా హైందవ సాంప్రదాయాల్లో పలు రకాలకు చెందిన కులాలు వృత్తుల వారిగా వారి వారి సాంప్రదాయాన్ని ప్రోత్సహించుకోవడం జరుగుతుంది ఈ మేరకు నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం పెంబి దస్తూరాబాద్ జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలంలోని ఆదివాసీలు పవిత్రంగా కొలిచే పండగ చేసుకుంటున్నారు గిరిజన తెగల్లో గుస్సాడి నృత్యానికి అత్యంత ప్రాధాన్యత ప్రపంచవ్యాప్తంగా వ్యాపించబడి ఉంది గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు వారి హక్కును గ్రామాల్లో సౌకర్యాలను మెరుగుపరచడానికి ఆదివాసి పోరు బిడ్డ స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సైతం కర్తవ్యాన్ని నిర్వహించడం హర్షనియమని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు

# బీసీ రిజర్వేషన్ల నిర్వీర్యానికి కుట్ర బీసీలకు ద్రోహం!





**అంబేద్కర్ ఆశయాలను కాల రాస్తున్న పాలకులు**

**జీఓ 143, 137 ఉల్లంఘనపై ఆగ్రహం.**

**క్షమాపణ చెప్పి, కేసు ఉపసం హరించుకోవాలి**

**ఎల్లుల సంతోష్ కుమార్ డిమాండ్**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** దేశ జనాభాలో సుమారు 56 శాతానికి పైగా ఉన్న బీసీ (వె నుకబడిన తరగతుల) హక్కు లను హరించి, వారి సామాజిక న్యాయ పోరాటాన్ని అణచి వే సేందుకు జరుగుతున్న కుట్రల ను సవిధాన్ బచావో దేశ్ బచా వో, బీసీ ఐక్య సంఘర్షణ సమి తి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షు లు ఎల్లుల సంతోష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు, సా మాజిక న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా దేశ పాలకులు, ఉన్నత న్యాయస్థానం కలిసి వ్యవహరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. అంబేద్కర్ ఆశయం: డా. బి.ఆర్. అంబే ద్కర్ కల్పించిన ఆర్టికల్ 340 ఉద్దేశం ఒక్కటే %-% జనాభా దా మాషా ప్రకారం బీసీలకు రిజ ర్వేషన్లు కల్పించడం ద్వారా వారిని సామాజికంగా, ఆర్థికం గా, రాజకీయంగా బలోపేతం చేయడం. దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ ఆర్టికల్ అ మలుకు అడ్డుకట్ట వేస్తూ, బీ సీలకు దక్కాల్సిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ని రాకరించడం రాజ్యాంగ స్ఫూ ర్తిని, అంబేద్కర్ ఆశయాలను కాలరాయడమే. పాలకవర్గాలు దీన్ని ఆసరాగా తీసుకుని 56 శాతం బీసీలకు ఉద్దేశ పూ ర్వ కంగా అన్యాయం చేస్తున్నా యి. ప్రభుత్వం ప్రకటించిన జివో.9 ద్వారా 42 శాతం రిజర్వేషన్ల ను అమలు చేయకుండా అ డ్డుకోవడానికి, రెడ్డి జాగృతి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసు వేయడం వెనుక స్పష్టమైన రా జకీయ కుట్ర ఉంది. ఈ చర్య పూర్తిగా బీసీల రిజర్వేషన్ల హ క్కులను నిర్వీర్యం చేయడానికే ఉద్దేశించింది.

**ముఖ్యమైన జివోల ఉల్లంఘన**

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించి గతంలో ప్రభు త్వం జారీ చేసిన ముఖ్యమైన ఉత్తర్వులు (%+ు%) లైన %+ు% 143 (ఎ) మరియు %+ు% 137 యొక్క స్ఫూర్తిని, అమలును కూడా ఈ కుట్రపూరిత కేసు అపహాస్యం చేస్తోంది. న్యాయ స్థానం ఆదేశాలను దుర్విని యోగం చేస్తూ, ప్రభుత్వం పా త జివో ల అమలుపై కూడా నిర్లక్ష్యం వహించడం రాష్ట్ర పా లకుల చిత్తశుద్ధిని శంకింపజే స్తోంది. బీసీల హక్కులకు వ్య తిరేకంగా వేసిన ఈ కేసు వెను క పెద్ద తలకాయలు ఉన్నాయ ని, ఇది పాలకవర్గాల అగ్రకుల దురహంకారాన్ని సూచిస్తోంద ని ఎల్లుల సంతోష్ కుమార్ తీ వ్రంగా ఆరోపించారు. డా. అం బేద్కర్ ఆశయాలను పరిరక్షిం చేందుకు, బీసీల సామాజిక న్యాయాన్ని కాపాడేందుకు సవిధాన్ బచావో దేశ్ బచావో మరియు బీసీ ఐక్య సంఘర్షణ సమితి తరపున మేము క్రింది డిమాండ్లను చేస్తున్నాం. బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా నిలిచిన కుట్రపూరిత కేసును వెంటనే, బేషరతుగా ఉపసంహరించు కోవాలి. రాష్ట్రంలో ఉన్న 56% బీసీల హక్కులను హరించే దుకు, అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరించి నం దుకు గాను, రెడ్డి జాగృతి సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు తక్షణ మే బహిరంగ క్షమాపణ చెప్పా లి. జివో.9తో పాటు, జివో 14 3 (ఎ) మరియు జి వో137 ల స్ఫూర్తికి అనుగుణంగా బీసీ రి జర్వేషన్లను వెంటనే అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఈ అగ్రకుల ఆధిపత్య కుట్ర లకు వ్యతిరేకంగా బీసీలు, ఎస్సీ లు, ఎస్టీలు, మైనార్టీలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. తక్షణమే స్పందించకపోతే, బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎల్లుల సంతోష్ కుమార్ ఈ పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరిం చారు.

# నియోజకవర్గ ప్రజలకు ఉమ్మడి జిల్లా గిరిజన ఆదివాసీలకు దీపావళి శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**




**ఖానాపూర్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** హైందవ సాంప్రదాయాల్లో అత్యంత ముఖ్యమైన పండగల్లో దీపావళి ఒకటి కాగా ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు స్థానిక శాసనసభ్యులు ఆదివాసి పోరుబిడ్డ వెడ్మ బొజ్జుపటేల్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా "ప్రజా జ్యోతి" తో మాట్లాడుతూ అన్ని కుటుంబాల్లో దీపావళి వెలుగులతో పాటు గిరిజన ఆదివాసీలకు ముఖ్యమైన దండోరా నృత్య మహోత్సవ ప్రదర్శన పండగ సందర్భంగా చోట చేరుతున్న గిరిజన ఆదివాసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిడ్డలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు చీకటి అనే కష్టాలు తొలగి వెలుగులు ప్రసాదించి మహిషాసుర మర్దిని అమ్మవారి ఆశీస్సులతో పాడి పంటలతోపాటు ఆయురారోగ్యాలతో ప్రజలతా సుఖశాంతులతో మెలగాలని కోరారు కుల మతాల కతీతంగా సంస్కృతి సాంప్రదాయాలకు సమూహంగా సముచిత స్థానాన్ని కల్పిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు

# తహసీల్దార్ కు మెమోరాండం ఇచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

**బజార్ హత్నూర్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** బీసీ 42%రిజర్వేషన్ కుకాంగ్రెస్ పార్టీ మద్దతుగా బంద్ పాటిం చిన అనంతరం ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మె న్ మల్లెపూల నర్సయ్య ఆధ్వ ర్యంలో స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సంద ర్భంగా నర్సయ్య మాట్లా డారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ లు వ్యవహరిస్తున్న తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి, బిఆర్ ఎస్ పార్టీ ల పై తీవ్ర విమర్శలు చేశారు. బిసి లకు 42% రిజర్వేషన్ ఇస్తామ ని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అం దుకు ముందుకు వచ్చి బిల్లు ఆమోదిస్తే ఆబిల్లును బిజెపి ఆపిందని ఆరోపించారు. గతంలో బీసీ రిజర్వేషన్లు తగ్గించింది బిఆర్ఎస్ అని అన్నారు. అనంతరం బజార్ హత్నూర్ తహసీల్దార్కు మెమోరాం డం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో మండలములోని కాంగ్రె స్ శ్రేణులు, నాయకులు, కార్య కర్తలు ఆయనతో పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించేంతవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎమ్మార్పీఎస్ నీ డల వెంటాడుతుంది

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** బీసీలకు కల్పించేంతవరకు ప్రభుత్వాలపై ఎమ్మార్పీ ఎస్ నీడలా వెంటాడు తుందని, అ విసాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీ సీ జేఏసీ జాతీయ కన్వీనర్, కో కన్వీనర్లు ఆర్ కృష్ణయ్య, జాజు ల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వ్యాప్త బాంద్ కు పిలుపు నిచ్చిన నేప థ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ సంపూర్ణం గా బంద్ లో భాగస్వామ్యం కావాలని ఎమ్మార్పీఎస్ కార్యక ర్తలకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా గురువారం అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా, జిల్లా కేంద్రంలో బిసి సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, చిక్కల దత్తు, కలాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బంద్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మా దిగ ఎమ్మార్పీఎస్ శ్రేణులు పా ల్గొని మద్దతు తెలిపి బంద్ లో భాగ స్వామ్యం అవుతూ సం పూర్ణంగా శాంతి యుతంగా బంద్ విజయ వంతం కోసం బీ సీ సంఘాల నాయకులతో మ మేకమై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వామపక్షాలు, సంపూర్ణంగా మ ద్దతు తెలిపిన కూడా సమస్య పరిష్కారం కాకపోవడానికి కా రణ మేందో ఈ యొక్క పార్టీ లు తెలపాలని ఆయన ప్రశ్నిం చారు? 56% జనాభా కలిగిన బీసీలకు 42 శాతం రిజర్వేష న్లు కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినంద నీయమని, అదేవిధంగా



బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి సమస్య పరిష్కారం అ య్యే విధంగా చొరవ చూపే బా ధ్యత తీసుకోవాలని గుర్తు చే శారు. ఇక్కడ మాటలు చెబు తున్న బిఆర్ఎస్ క్షేత్రస్థాయి లో పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. రాజ్యాంగం 50% రిజ ర్వేషన్లకు మాత్రమే పరిమిత అని చెబుతున్న సాకులు సరైన వి కావని అగ్రకులాలకు జనా భాకు మించి10% జనాభాకు మించి కల్పించడం దేనికి సంకే తం? తమిళనాడు రాష్ట్రంలో 69% రిజర్వేషన్లు అ మలవు తున్నప్పుడు, దేశానికి ఒకే రా జ్యాంగం ఉండాలని జమ్మూ కాశ్మీర్ అంశంలో ఆర్టికల్ 370 డి రద్దు చేస్తూ అనేక సందర్భా లలో ఇప్పుడున్న కేంద్ర ప్రభు త్వం, రాజ్యాంగ సవరణలు చే స్తున్నటువంటి పరిస్థి తుల్లో ఈ యొక్క 42% రిజ ర్వేషన్ కు కూడా 9 షెడ్యూల్ చేర్చి, పార్ల మెంటు ద్వారా చట్టబద్ధత క ల్పించి బీసీలకు న్యాయం చే యాలని డిమాండ్ చేశారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీసీ బంద్ విజయ వంత



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం శనివారం తెలం గాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చేపట్టిన ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో విజ యవంతమైంది. ఈ బందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ఎల్ తో పాటు బహుజన సమాజ్ పార్టీ, డి. ఎస్.పి, తదితర పార్టీల నేత లు అందరు కూడా మద్దతు తెలిపారు. వ్యాపారులు దు కాణాలను మూసివేసి స్వచ్ఛం దంగా ఈ బందులో పాల్గొన్నా రు. ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించా రు. పలుచోట్ల జాతీయ రహ దారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఆర్టీసీ బస్సు లు ఏమాత్రం తిరగలేదు. అవి కేవలం డిపోలకే పరిమితమ య్యాయి. పలు ఉద్యోగ సం ఘాలు సైతం ఈ బందుకు స హకరించాయి. పాఠశాలలు సినిమా థియేటర్లు అన్ని మూ సి వేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలను సైతం మూసి వేసి బంద్ కు మద్దతు ఇచ్చారు. వి ద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ బంద్ కు మద్దతు నిస్తూ చేపట్టిన ఆందోళన కార్య క్రమాల్లో పాలుపంచుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించిం ది. నిర్మల్, మంచిర్యాల, కొము రం భీం ఆసిఫాబాద్, ఆదిలా బాద్ జిల్లాలో ఈ బంద్ సంపూ ర్ణంగా ప్రశాంతంగా, విజయ వంతంగా జరిగింది. ఈ బందుకు అంబేద్కర్ యువజన సంఘం ఎమ్మార్పీఎస్ తుడుం దెబ్బ తదితర సంఘాలు కూడా పెద్ద ఎత్తున మద్దతు నిచ్చి బందు లో పాల్గొన్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు లు గట్టి బంధువస్తు ఏర్పాటు చేశారు. బంద్ ప్రశాంతంగా జర గడంతో వివిధ పార్టీల నాయ కులు, ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు ఊపిరి పీల్చుకు న్నారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జ రగలేదు. బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా వివి ధ పార్టీల నాయకులు మాట్లా డుతూ తక్షణమే బీసీలకు జ నాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా అమ లు చేయాలని డిమాండ్ చేశా రు. లేని పక్షంలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరిం చా రు. బీసీలకు న్యాయమైన 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు పోరాటం చేస్తా మని హెచ్చరించారు. పలు చో ట్ల అగ్రకులాల సంఘాలు కూ డా ఈ బందుకు సహకరించా యి.



## అంబేద్కర్ అవమానపరిచిన ఆర్టీసీ ఉద్యోగి పై చర్య తీసుకోవాలి

**జిల్లా ఎస్పీకి వినతి పత్రం సమ ర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా లోని ఆది లాబాద్ ఆర్టీసీ డిపో లో మె కానిక్ గా విధులు నిర్వహిస్తు న్న (ఓంకార్) అనే వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డా బిర్ అం బేద్కర్ ని అదేవిదంగా భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ అ నుచిత వాక్యాలు చేసిన ఆర్టీసీ మెకానిక్ ఓంకార్ ను వెంటనే అరెస్ట్ చేసి కటిన చర్యలుతీసు కోవాలని జిల్లా ఎస్పీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## పత్తి కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి.. ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, అక్టోబర్ 18 : ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లు, కౌలు రైతుల నమోదును పగడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తి కొనుగోళ్లు, కౌలు రైతుల నమోదు, క్రాప్ బుకింగ్, పంట నష్టం అంచనాలపై మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు కలుగకుండా వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు ప్రతి మండల స్థాయిలో సమన్వయం పెంచాలని సూచించారు. కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేసి, రైతుల సౌకర్యం కోసం అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని ఆదేశించారు. కౌలు రైతుల నమోదులో నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని, అర్హులైన ప్రతి రైతు వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలదేవి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్, ఏడీ మారెటింగ్ అధికారి గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ సక్సెస్.. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన హెూరు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ఆదిలాబాద్ జిల్లాలో విజయవంతమైంది. ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోగా.. వ్యాపార, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఉదయం ఆదిలాబాద్ ఆర్టీసీ బస్సుడిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. బస్సులు బయటకు రాకుండా బైఠాయించారు. బీఆర్ఎస్ నాయకులు మోటార్ సైకిళ్లపై తిరుగుతూ దుకాణాలు మూసివేయించారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి అమలంబిస్తున్నాయని మండిపడ్డారు. దేశంలో 60 శాతం బీసీ జనాభా ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల హక్కులు కాలరాస్తున్నాయన్నారు. రెండు ప్రభుత్వాలు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉన్నా.. కపట బుద్ధితో వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను అణిచివేత ధోరణి అపాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లతోపాటు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. బీఆర్ఎస్‌తోపాటు పలు పార్టీలు, బీసీ జేఏసీ, ప్రజా సంఘాలు శనివారం ఇచ్చిన బంద్ నిర్మల్ జిల్లాలో విజయవంతమైంది. వ్యాపారులు తమ దుకాణాలు స్వచ్ఛందంగా మూసి ఉంచారు. మందుల దుకాణాలు, ఆసుపత్రులు తెరిచి ఉంచారు. నిర్మల్, భైంసా బస్‌డిపోల ఎదుట శనివారం తెల్లవారుజామునే బీసీ సంఘాల నేతలతోపాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైఠాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు.